POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم    نَحۡمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡم    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

సంచిక 26

వార్షిక చందా 300/-రూ॥

# బదర్
వార పత్రిక
The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

29 జూన్ 2017, 04 షవ్వాల్ 1438 హి.ఖ, 29 ఎహ్‌సాన్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారము అందించుగాక! *(ఆమీన్)*

దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసున్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?.

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును గుర్తుంచుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు.

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం**

దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసుల్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?. నమ్మకము లేకుండానే మీరు మీ మనోవాంచల ఉద్రేకతల నుండి నిలువగలరా?, నమ్మకము లేకుండానే మీరు మనశ్శాంతిని పొందగలరా?, నమ్మకము లేకుండానే మీలో స్వచ్ఛమైన మార్పును మీరు సృష్టించుకోగలరా?, నమ్మకము లేకుండానే మీరు నిజమైన ఆనందమును పొందగలరా?........అందుకే నమ్మకము లేకుండానే మీరు అంధాకారమైన జీవితము నుండి బయటకు రాలేరని, అదే విధముగా పరిశుద్ధ ఆత్మ మీకు లభించదనే విషయమును జ్ఞప్తియందుంచుకొనుము. నమ్మకమును కల్గిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే దేవున్ని వీక్షించెదరు. అనుమానాలు, అపోహాలను వీడిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే పాపముల నుండి విముక్తి పొందెదరు. తదుపరి పాపముల నుండి మీరు విముక్తి పొందుటకై మీలో నమ్మకమనే సంపదను పొందిన మీరు కూడ అదృష్టవంతులు. పాపము, నమ్మకము రెండు ఏకము కాలేవు. అత్యంత విషముగల పామును చూస్తూనే అది ఉన్నటువంటి పుట్టలో మీరు చేయి పెట్టగలరా?, అగ్ని గోళంతో నిండిన రాళ్ళ వర్షం కురుస్తున్న చోట లేదా పిడుగులు పడుచున్న చోట లేదా రక్తంను చిందించూ సింహం వేటాడు ప్రదేశములో లేదా మానవ సంతానాన్ని నాశనం చేయు ప్లేగ్ వ్యాధి వంటి అంటువ్యాధులు ప్రభలు ప్రదేశములో నీవు నిలువగలవా?. ఒకవేళ నీకు ఆ పాముపై, పిడుగుపై, ప్లేగ్ వ్యాధిపై, సింహంపై ఉన్నట్లుగా దేవునిపై నమ్మకమే ఉన్నచో వాటికి భిన్నముగా నడుచుకుంటూ, దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శిస్తూ మీరు అతని శిక్షకు గురి కావడం అనేది జరుగదు. లేదా స్వచ్ఛత, అభిమానంలో మీరు అతనితో అనుబంధమును తెంచుకోలేరు.

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును గుర్తుంచుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు. మీకు నమ్మకమే కలుగలేదు. ఎందుకనగా దాని రుగ్మతలను మీరు ఇంత వరకు రుచి చూడలేదు. అందుకు గల కారణం నేటికి మీరు పాపములను వీడలేదు, మీరు వేయవలసిన ముందడుగు ఇంత వరకు వేయలేదు, మీరు భయపడవలసిన విధముగా భయపడడం లేదు. కావున మీరే ఒకసారి ఆలోచించండి, ఒక పుట్టలో పాము ఉన్నదని తెలిసిన వ్యక్తి ఆ పుట్టలో ఏనాడైన తన చేయిని పెట్టగలడా?, తాను ఆరాగించే భోజనంలో విషం ఉన్నదని తెలిసిన వ్యక్తి ఏనాడైన ఆ భోజనంను భుజించగలడా?, ఒక గుహలో సింహము ఉన్నదని తెలసి కూడ ఒక వ్యక్తి అజాగ్రతగా, అవివేకిగా ఏ విధముగా ఆ గుహ వైపు అడుగులు వేయగలడు?. అలాంటప్పుడు మీ కన్నులు, మీ చెవులు, మీ చేతులు, మీ పాదములు ఎందుకని పాపములు చేయుచున్నవి. ఒకవేళ మీకు దేవునిపై, మంచి చెడులపై నమ్మకమే ఉన్నచో, నమ్మకముపై పాపము ఏనాడు ఆధిక్యతను సాధించదు. మిమ్ములను కాల్చి, బూడిదగా మార్చి, మీ స్వరూపానే నాశనం చేయు అగ్నిని చూస్తూనే స్వయముగా మిమ్ములను మీరే ఆ అగ్నికి ఎందుకు ఆహుతులను చేసుకొందురు?. నమ్మకపు గోడలు ఆకాశము నంటుకొని ఉన్నాయి. షైతాన్ వాటిని అదిరోహించలేదు. అందుకే పరుశుద్ధింపబడిన వారందరు నమ్మకముతోనే పరుశుద్ధింపబడినారు. నమ్మకము దు:ఖమును భరించూ శక్తినిచ్చును. అంతేగాకా ఒక చక్రవర్తిని కూడ పీఠము నుండి దించివేసి అతనికి సాధారణ జీవితమును నొసంగును. నమ్మకము ప్రతి కష్టమునకు సులువు మార్గమును చూపును. నమ్మకము దేవున్ని చూపును. ఇతర పాప విమోచన మార్గములన్నియు అసత్యమైనవి. సమ్మతం కాని ధాన ధర్మములన్నియు వ్యర్థమైనవి. ప్రతి పరిశుద్ధత నమ్మకమనే మార్గము ద్వారనే లభించును. పాపముల నుండి కాపాడునది, దేవున్ని ప్రసన్నత చేయునది, దేవ దూతలతో స్వచ్ఛతలో, అనుబంధములో ముందడుగు వేయున్నట్లు చేయునది కేవలం నమ్మకము ఒక్కటే. నమ్మకమనే సాధనమును ప్రవేశపెట్టని ప్రతి ధర్మము అసత్యమైనదే. స్వచ్ఛమైన విధానాల ద్వారా దేవున్ని ప్రసన్నత చేయించలేని ప్రతి ధర్మము నిరాధారమైనది. పురాతన గాథలు కాకుండా మరేమియు లేని ప్రతి ధర్మము మృత ధర్మమే. గతంలో దేవుడు ఏ విధముగా యున్నాడో నేడు కూడ అలాగే యున్నాడు. అతని శక్తులు గతంలో ఏ విధముగా యుండెనో నేడు అదే విధముగా గలవు. గతంలో నిదర్శనాలు చూపినట్లుగా నేడు అతడు నిదర్శనాలను చూపగలడు. అలాంటప్పుడు మరి నీవెందుకు కేవలం గాథలతోనే సంతృప్తి చెందుచున్నావు.

(కిస్తియే నూహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 66-68)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

మానవుని జీవితములో అనేక సమస్యలు ఎదురగుచుండును. వ్యక్తి గతంగా కూడ ఎన్నో ప్రాపంచిక సమస్యలను ఎదుర్కొవలసి యుండును. సహనము తప్ప మరేమి చేయలేని అనేక ప్రాపంచిక కష్టములను మానవుడు ఎదుర్కొనును. ధనము, సంతానము, ప్రాపంచిక సామాగ్రి మొ॥ వాటి వలన నష్టము కలుగును. ఇటువంటి పరిస్థితులలో ప్రాపంచికులలో కొందరు రోధించి నష్టమును భరించును. కాని అధికులకు ఇలాంటి నష్టములను భరించు శక్తి యుండదు. ఎందుకనగా వారు ఒకవేళ భరించుచున్నచో కేవలం ఒక ప్రాపంచికుడి వలే భరించును, కొన్ని సందర్భాలలో నాస్తికంతో కూడిన పదాలు ఉచ్చరించును. దేవున్ని నిందిస్తూ దూషించును. లేదా కొందరు ప్రాపంచిక నష్టములను భరించలేక మతిస్థిమితం కోల్పోతారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్‌ను విశ్వసించినందున మనమిలా యున్నాము, యుండవలెను. ప్రాపంచిక పరీక్షలు, వ్యతిరేకుల శత్రుత్వముల వలన ఓర్పును వీడకూడదు. విశ్వాసమును కోల్పోకూడదు. మనము ఈ ప్రాపంచీకుల ఎదుట కాకుండా సర్వ శక్తివంతుడైన అల్లాహ్ ఎదుట మోకరిల్లుటకు ప్రయత్నించవలెను. అతనినే సహాయమును వేడుకోవలెను. మన దుఃఖములను దూరము చేయగల సమర్థుడు అల్లాహ్ తఆలాయేనని మనము అవగాహన కలిగియున్నాము. బాధ కలిగినప్పుడు మనము ప్రాపంచికుల ముందు కాక సర్వశక్తివంతుడైన అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లి అతనితోనే సహాయము యాచించవలెను. మన ఓర్పు, ప్రార్థన వలన అతడు మాత్రమే ఈ కష్టముల నుండి మోక్షము కలిగించవచ్చును, మోక్షము కలిగించును. ఇన్‌షాఅల్లాహ్.

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దాసునిగా ఇస్లాం పునర్వైభవం కొరకు వచ్చిన, సర్వ ధర్మాలపై ఇస్లాం వైభవమును చాటుటకు వచ్చిన, ముసల్మానులలో గల వర్గ భేదాలను రూపుమాపి ఐక్యమత్యమును నెలకొల్పి ఒకే సమాజంగా తీర్చిదిద్దుటకు వచ్చిన వ్యక్తికి దాసులుగా మనము మారినందున మనము కూడ స్వంత వ్యక్తుల, పరాయి వ్యక్తుల వ్యతిరేకతలను ఎదుర్కోవలసియుండును. ఇస్లాం మొదటి కాలములో ముస్లిములు బాహ్యాయముగా ఎదుర్కొన్న వ్యతిరేకతల విధముగా ప్రపంచ అధిక దేశములలో నేడు ముస్లిమేతరులు బాహ్యాముగా వ్యతిరేకించరు. ఒకవేళ ముస్లిమేతరులు వ్యతిరేకించినచో ఎంతో ప్రణాళికబద్దంగా చాలా ఆలోచించి వ్యతిరేకిస్తారు. అంతేగాకా వారు ఏ విధముగా ఇస్లాంపై దాడులు చేయుదురనగా చూపరులకు మేము వారిపై ఎలాంటి దౌర్జన్యము చేయడం లేదని చెప్పుకొను విధముగా దాడులు చేయుదురు.

"మీరు అన్ని రకాల పీడనము, ఆందోళన కలిగించే ప్రాంతముల నుండి దూరముండవలెనని మీకు పదే పదే చెప్పుటకు నేను నియమించబడ్డాను. దూషణములు విని కూడ సహనము పాటించుము. దుష్టత్వమునకు మంచితనముతో సమాధానిమివ్వుము. అశాంతి కలిగించుటకు ఎవరైనా ప్రయత్నించినప్పుడు మీరక్కడి నుండి వెళ్లిపోవడమే మేలు. మృదువుతో సమాధానిమవ్వుము. పదే పదే జరిగనదేమనగా ఒక వ్యక్తి ఎంతో ఉద్రేకముతో వ్యతిరేకించును. వ్యతిరేకతలో అశాంతి మార్గమును అవలంభించును. తద్వారా వినేవారిలో కోపము కట్టలు తెంచుకొనును. కాని బదులుగా మృదుభాషతో సమాధానము లభించినప్పుడు, దూషణలను ఎదురించినప్పుడు అతనికి స్వయముగా లజ్జ కలుగును. అతని ప్రవర్తన పట్ల సిగ్గుతో తల దించుకొనును. మీరు సహనమును వీడకూడదని నేను పదే పదే మీకు తెలుపుచున్నాను. సహనంతో జరుగు కార్యములు ఫిరంగులతో కూడ జరుగవు. దూషణలకు కూడ మృదువుతో సమాధానమివ్వవలెనని మనకు బోధించబడెను."

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యిదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 12 మే 2017 ( 12 హిజ్రత్ 1396 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اسْتَعِيْنُوْا بِالصَّبْرِ وَالصَّلٰوةِ ؕ اِنَّ اللّٰهَ مَعَ الصّٰبِرِيْنَ ○

అనగా ఓ విశ్వాసులైన ప్రజలారా! శాంతముగను, ప్రార్థనా పూర్వకముగను అల్లాహ్ సహాయమును ఆర్థించుము. నిశ్చయముగా అల్లాహ్ శాంత చిత్తులకు తోడ్పడును.

మానవుని జీవితములో అనేక సమస్యలు ఎదురగుచుండును. వ్యక్తి గతంగా కూడ ఎన్నో ప్రాపంచిక సమస్యలను ఎదుర్కొవలసి యుండును. సహనము తప్ప మరేమి చేయలేని అనేక ప్రాపంచిక కష్టములను మానవుడు ఎదుర్కొనును. ధనము, సంతానము, ప్రాపంచిక సామాగ్రి మొ॥ వాటి వలన నష్టము కలుగును. ఇటువంటి పరిస్థితులలో ప్రాపంచికులలో కొందరు రోధించి నష్టమును భరించును. కాని అధికులకు ఇలాంటి నష్టములను భరించు శక్తి యుండదు. ఎందుకనగా వారు ఒకవేళ భరించుచున్నచో కేవలం ఒక ప్రాపంచికుడి వలే భరించును, కొన్ని సందర్భాలలో నాస్తికంతో కూడిన పదాలు ఉచ్చరించును. దేవున్ని నిందిస్తూ దూషించును. లేదా కొందరు ప్రాపంచిక నష్టములను భరించలేక మతిస్థిమితం కోల్పోతారు. కాని అల్లాహ్ తఆలా ఆదేశమును నమ్ముచు, అతను పంపిన ఒక ప్రవక్తను లేదా అవతారున్ని తాము నమ్మినందుకు అల్లాహ్ తఆలా దాసులలో కొందరు ప్రాణ, ధన నష్టమును భరించుతారు, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటారు లేదా శారీరకంగా హింసను భరిస్తారు. అలా వారు ఆ నష్టములను దేవుని ప్రీతి కొరకు భరిస్తూ, అతని ప్రీతి కొరకే ప్రాణ త్యాగాలు కూడ చేయుదురు. పైగా వారు ఎలాంటి దూషణలు చేయకుండా వాటిని భరించెదరు. అంతేగాకా వారు అల్లాహ్ తఆలాతో ఇట్లు దుఆ కూడ చేస్తారు. ఓ అల్లాహ్! నీవు పంపిన

వానిని నమ్మినందుకే మమ్ములను హింసిచుచున్నందున నీవే మా సహన శక్తులను పెంచుము. నీవు స్వయముగా మాకు సహకరించుము. ఆ క్రూరుల హింస నుండి రక్షించుము. నీ కొరకు మేము ఏ పరీక్షను ఎదుర్కొంటున్నామో అందులో ఉత్తీర్ణులగుటకు అనుగ్రహించుము.

ప్రాపంచికులు ప్రవక్తల జీవిత చరిత్రను పఠించెదరు లేదా ఆలకించెదరు. సాధరణ ముసల్మానులు పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రవక్తల మరియు వారిని విశ్వసించిన వారి వాక్యములను చదువెదరు లేదా ఇతరుల ద్వారా ఆలకించెదరు. ఆరంభములో ముసల్మానుల పట్ల వహించిన క్రూరత్వపు వాక్యములను చదువెదరు లేదా వారి ఉలమాల ద్వారా ఆలకించెదరు. కాని అహ్మదీయులు మాత్రం ముహమ్మదీయ మసీహ్‌ని విశ్వసించినందుకు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసున్ని విశ్వసించినందుకు, ఇస్లాం పునరుద్ధరణ కోసం అవతరించిన దేవుని దూతను విశ్వసించినందులకు ఆచరణపరంగా ఈ స్థితిని ఎదుర్కొంటున్నారు. ఇవి ఇతరుల కొరకు బహుశ ధార్మిక హింసల పాత సంఘటనలు, కథలు కావచ్చును.

ధర్మము వలన మేము కూడ వ్యతిరేకతలను, శత్రుత్వములను ఎదుర్కొంటున్నామని ఇంకా మరి కొన్ని వర్గములు, పక్షములు వాదించవచ్చును. కాని ఈ వర్గములు, పక్షములన్నియు అవకాశము లభించినచో తాము ఎదుర్కొంటున్న విధముగా తమ వ్యతిరేకులు, శత్రువులతో ప్రతీకారము తీర్చుకొంటారు. కాని విశ్వాసుల ఆదర్శము అహ్మదీయులు మాత్రమే చూపిస్తారు. చట్టమును తమ చేతుల్లోకి తీసుకోరు. దౌర్జన్యములను భరించుచు అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లుతారు. అతనితోనే సహాయమును యాచించుతారు. అహ్మదీ ముస్లిములు-ఇతర ప్రాపంచిక వ్యక్తులలో ఒక పెద్ద వ్యత్యాసము ఇదే.

హజ్రత్ మసీహ్ మౌఊద్‌ను విశ్వసించినందున మనమిలా యున్నాము, యుండవలెను. ప్రాపంచిక పరీక్షలు, వ్యతిరేకుల శత్రుత్వముల వలన ఓర్పును వీడకూడదు. విశ్వాసమును కోల్పోకూడదు. మనము ఈ ప్రాపంచీకుల ఎదుట కాకుండా సర్వ శక్తివంతుడైన అల్లాహ్ ఎదుట మోకరిల్లుటకు ప్రయత్నించవలెను. అతనినే సహాయమును వేడుకోవలెను. మన దుఃఖములను దూరము చేయగల సమర్థుడు అల్లాహ్ తఆలాయేనని మనము అవగాహన కలిగియున్నాము. బాధ కలిగినప్పుడు మనము ప్రాపంచికుల ముందు కాక సర్వశక్తివంతుడైన అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లి అతనితోనే సహాయము యాచించవలెను. మన ఓర్పు, ప్రార్థన వలన అతడు మాత్రమే ఈ కష్టముల నుండి మోక్షము కలిగించవచ్చును, మోక్షము కలిగించును. ఇన్‌షాఅల్లాహ్. స్వచ్ఛతతో అతనిని వేడుకొను వారిని అతడు అనుగ్రహించకుండా వెనుకకు పంపడు. అతని కోసం, అతని జమాఅత్ కోసం త్యాగాలు చేయువారికి అతడు తప్పక ప్రతిఫలములను అందించును. మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశమునకు అనుగుణముగా నడుచుకొనుచున్న వారము. ఆ ఆదేశపు ఆవగాహణను కల్గి యున్నవారము. ఈ విషయమును గూర్చి వారిట్లు తెల్పిరి: విశ్వాసి వ్యవహారము విచిత్రముగా యుండును. అతని వ్యవహారమంతయు లాభదాయకముగానే యుండును. ఈ స్థాయి కేవలం విశ్వాసికే లభించును. ఒకవేళ అతనికి ఏదేని ఆనందము కల్గినచో అతడు అందుకు కృతజ్ఞతలు తెలుపుతాడు. అల్ హందులిల్లాహ్ చదువును. అల్లాహ్ సన్నిదిలో మోకరిల్లును. ఈ నవడిక కూడ అతనికి లాభసాటిగా మారుతుంది. ఒకవేళ అతనికి ఏదేని కష్టము ఎదురైనచో అతడు దానిపై సహనం వహించును. ఈ విధానము కూడ అతడికి లాభధాయకముగానే నిలుస్తుంది.

(సహి ముస్లిం, కితాబ్ జొహద్ వ ర్రకాయిబ్, బాబ్ అల్ మోమినూన్ అమర్ కుల్లుహు ఖైరున్,7500)

దైవ మార్గములో పెద్ద పెద్ద కష్టాలు ఎదురైనప్పుడు వాటిపై సహనం వహిస్తూ, అల్లాహ్ తాలాను వేడుకున్నచో చివరికి అవి ఆ దాసునికి ప్రయోజనమునే చేకూర్చును. కాని మన ఆరాధ్య దైవం తన దాసులకు అమితముగా అనుగ్రహించేవాడు. ఒక విశ్వాసి చిన్న చిన్న బాధలను ఓర్పుతో సహించినచో అతడు వారిని అనుగ్రహించకుండా పంపించడు. ఈ విషయమును తెలుపుచు ఒక చోట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా ఉపదేశించిరి. ఒక ముసల్మానుడికి అలసత్వం, అనారోగ్యం, బాధ, ఆవేధన, దు:ఖం కల్గినచో, చివరికి అతని కాలుకు ముళ్ళు గ్రుచ్చుకున్నను అందుకు ఫలితముగా అల్లాహ్ తాలా అతని కొన్ని పాపములను క్షమించును.

(సహి బుఖారి, కితాబుల్ మర్జి, బాబ్ మా జాఅ ఫి కఫ్ఫారతుల్ మర్జి హదీస్ 5641)

ఒక విశ్వాసిని చిన్న విషయము వలన కూడ కరుణించు అల్లాహ్ తఆలా దయామయుడు, కరుణామయుడు. అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లు విశ్వాసి కొరకు అల్లాహ్ తఆలా తరపున శుభవార్తలే శుభవార్తలు గలవు.

ఒక సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సహనము, ప్రార్థన ప్రాముఖ్యత మనకు తెలుపుచు, దానికి బదులు అల్లాహ్ తఆలా వ్యవహారమును ప్రస్తావించుచు ఇట్లనిరి. అల్లాహ్ మార్గములో ప్రవహించు రక్త బిందువు, రాత్రి పూట నఫిల్ (అదనపు నమాజ్) చుదువుచు దైవభీతి వలన కారే కన్నీరు బిందువు కంటే ఎక్కువ అల్లాహ్ తఆలాకు ఏ బిందువు అధికముగా ఇష్టము లేదు. సహనము పాటించుచు మానవుడు త్రాగే చుక్క కంటే ఎక్కువ అల్లాహ్ తఆలాకు ఏ చుక్క ఇష్టము లేదు. అనగా మానవుడు కష్టాలలో ఉన్నప్పుడు ఎదురుపడే పరిస్థితులపై సహనం వహించినచో, అది కూడ కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకైనచో అల్లాహ్ తాలాకు ఆ సహనం ఎంతో ఇష్టముగా నుండును. అదే విధముగా అల్లాహ్ తాలాకు కోపంలో వచ్చిన ఆవేశంను అతి కష్టముపై అనుచుకొను విధానం కూడ ఎంతో ఇష్టముండును. కోపంను చూపించడంను కాదు, కోపంను అనుచుకోవడం అల్లాహ్‌కు ప్రీతిని కల్గించును. మానవుడు కోపంను అనుచుకొను ఎన్నో సందర్భాలు వస్తూనే ఉంటాయి. సహనంను పాటించును, అది కూడ కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు సహనంను పాటించును. ఫలితముగా అతడు అల్లాహ్ తాలా ప్రీతిని పొందువాడగును.

కావున వ్యక్తిగత సమస్యల వలన నష్టము కలుగుచున్నను లేదా జమాఅత్ సమస్యలు అయినను అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సూత్రమును సూచించిరి. అది ఏమిటనగా అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లుట, సహనమును ప్రదర్శించుట ద్వారనే అల్లాహ్ తఆలా సామీప్యమును అందించును. మరొక సందర్భమున వారిట్లు తెల్పిరి: అల్లాహ్ తాలా తన ప్రియ దాసుల పట్ల ఎంతో పౌరుషంను కల్గి యుంటాడు. అతనికి కష్టాన్ని, నష్టాన్ని చేకూర్చే వారిని పట్టుకొని శిక్షించును.

(సహి బుఖారి, కితాబు ర్రికాబ్, బాబ్ తవాజఅ, హదీస్ 6502)

ఏ సమస్యను అల్లాహ్ తాలా స్వయముగా పరిష్కరించుచున్నాడో ఆ సమస్యలో మానవునికి తల దూర్చవలసిన అవసరం ఏమి యున్నది. అల్లాహ్ తాలా కేవలం తన సన్నిదిలో మోకరిల్లే వారి, తన ప్రీతి కోసం సహనం వహించేవారి శత్రువులను ఎదుర్కొనడమే గాకా మరో సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు మానవునిపై దౌర్జన్యము చేయబడినప్పుడు అతడు సహనము పాటించినచో అల్లాహ్ తఆలా అతనికి గౌరవము అందించును. అల్లాహ్ తఆలా ఎవరికి గౌరవము ప్రసాదించునో ఆ దాసుని కొరకు మరే సత్కారము అవసరముండును.

నేడు వివిధ దేశములలో అహ్మదియ్యా జమాఅత్ సభ్యులు ఎదుర్కొంటున్న కఠినత్వ, బాధాకర పరిస్థితుల వలన సహనము, ప్రార్థనతో అల్లాహ్ సహాయమును కోరుచు అతని ఎదుట మోకరిల్లుట మన కర్తవ్యము.

అవిశ్వాస నాయకులను పట్టుకొని వారి నుండి మనలను రక్షించగలవాడు, వారి కుట్రల నుండి మనలను రక్షించి, వారి కుతంత్రాల నుండి కాపాడుటకు అధిక శక్తి గల వాడు అతడే. శత్రువు శక్తివంతుడైనను, అన్ని రకాల ఆయుధాలు ప్రయోగించినను చివరికి అపజయమును పొందుటను మరియు జమాఅత్ అహ్మదియ్య ప్రతి రోజు ప్రగతి పథంలో ముందుకు సాగడంను మనము జమాఅత్ చరిత్రలో చూస్తూనే ఉన్నాము.

కష్టాలు, బాధలను స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచర వర్గీయులు అనుభవించ వలసి వచ్చినది. అలా వారు వాటిని అనుభవించిన తరువాతయే వారికి విజయములు లభించినవి. అలాంటప్పుడు ఏ లాంటి కష్టాలు, బాధలు అనుభవించకుండానే విజయములను పొందుటకు మనము ఎంతటి వారలము?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుభవించిన ఆ బాధకరమైన కాలమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి:

" 13 సంవత్సారాల కాలం తక్కువేమి కాదు. ఈ కాలంలో వారు (స) ఎదుర్కొన్న కష్టములను వివరించడం సామాన్యమైన విషయం కాదు. వారిని బాధలకు, కష్టాలకు గురి చేయుటలో వారి కులస్థులు ఎలాంటి అవకాశంను వదిలేవారు కాదు. కాని అల్లాహ్ తాలా వైపు నుండి ఆయా కష్టాలకు సహనం, సంయమనం పాటించుమని ఆదేశాలు అందుచుండేవి. గత ప్రవక్తలు ఏ విధముగా సహనంను వహించిరో అదే విధముగా నీవు కూడ సహనంను వహించుమని పదే పదే ఆదేశాలు అందుచుండేవి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వలస్లం ఎంతో ఓర్పుతో ఆయా కష్టాలను భరించేవారు, పైగా ఇస్లాం ప్రచారంలో ఎలాంటి అలసత్వమును ప్రదర్శించకుండా క్రితం రోజు కన్న అధిక ఉత్సాహంతో ప్రచారం కొనసాగించేవారు. వాస్తవమేమగా ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం గారి సహనం గత ప్రవక్తల వంటి సహనం కాదు. ఎందుకనగా వారు కేవలం ఒక పరిమిత జాతి కొరకే అవతరించిరి. అందుకే వారు ఎదుర్కొన కష్టాలు, బాధలు కూడ ఒక పరిమిత స్థాయి వరకే ఉండేవి. అందుకే వారి సహనం కన్న ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సహనం చాలా అధికమైనది. ఎందుకనగా ముందుగా వారి (స) జాతియే వారి పట్ల శత్రుత్వంను ప్రదర్శించినది. వారిని రకారకాలుగా చిత్ర హింసలకు గురి చేసినది. ఆ తరువాత క్రైస్తవులు కూడ వారితో శత్రుత్వంను ప్రారంభించిరి. "

( మల్ఫూజాత్ సంపుటి7, పుట 198-199, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దాసునిగా ఇస్లాం పునర్వైభవం కొరకు వచ్చిన, సర్వ ధర్మాలపై ఇస్లాం వైభవమును చాటుటకు వచ్చిన, ముసల్మానులలో గల వర్గ భేదాలను రూపుమాపి ఐక్యమత్యమును నెలకొల్పి ఒకే సమాజంగా తీర్చిదిద్దుటకు వచ్చిన వ్యక్తికి దాసులుగా మనము మారినందున మనము కూడ స్వంత వ్యక్తుల, పరాయి వ్యక్తుల వ్యతిరేకతలను ఎదుర్కోవలసియుండును. ఇస్లాం మొదటి కాలములో ముస్లిములు బాహ్యాయముగా ఎదుర్కొన్న వ్యతిరేకతల విధముగా ప్రపంచ అధిక దేశములలో నేడు ముస్లిమేతరులు బాహ్యాముగా వ్యతిరేకించరు. ఒకవేళ ముస్లిమేతరులు వ్యతిరేకించినచో ఎంతో ప్రణాళికబద్దంగా చాలా ఆలోచించి వ్యతిరేకిస్తారు. అంతేగాకా వారు ఏ విధముగా ఇస్లాంపై దాడులు చేయుదురనగా చూపరులకు మేము వారిపై ఎలాంటి దౌర్జన్యము చేయడం లేదని చెప్పుకొను విధముగా దాడులు చేయుదురు. మొత్తానికి అంతర్గతముగా వారు చాలా పెద్ద ఎత్తులో వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టెదరు. కావున వారి వ్యతిరేకతలను కూడ మనము వారి మార్గములను అనుసరించే మనము ఎదుర్కోవలసియున్నది. ఇస్లాం వ్యతిరేకులు ఇస్లాంను అంతము చేయుటకు ఉపయోగించుచున్న ఆయుధమునే మనము కూడ ఉపయోగించవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిరి. అది సాహిత్యము, ప్రచార ఆయుధము.

(చష్మాయే మా అరిఫత్ , రుహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 93)

ముస్లిమేతర దేశాలలో ఇస్లాం వ్యాపించడం ప్రారంభించగానే, ఇక్కడి ముస్లిమేతరులు ఇస్లాంను స్వీకరించడం ప్రారంభించగానే ముస్లిమేతరులు కూడ జమాఅత్‌ను వ్యతిరేకించెదరు. కొన్ని ప్రాంతాలలో పై విధముగా జరుగుచున్నది కూడ. ప్రారంభములో కొన్ని చర్చీల యాజమాన్యాలు ఎంతో ఉత్సాహముగా మనము మన కార్యక్రమాలను నిర్వహించుకొనుటకు అనుమతి నిచ్చేవి. కాని ప్రజల ఆలోచనలు మనకు అనుకూలముగా మారి జమాఅత్‌ను స్వీకరించడం ప్రారంభించగానే వారు వ్యతిరేకించడం మొదలు పెట్టినారు. ఆ తరువాత మన కార్యక్రమాలకు వారు ప్రాంగణములను అద్దే కివ్వడమే మానేసారు. అహ్మదియ్య జమాఅత్ ప్రచారము చేయుచున్న, వ్యాపింపజేయుచున్న ఇస్లామే నిజమైన ఇస్లాం అని, వీరొక కాలములో విజయము పొందుతారని వారికి తెలుస్తున్నది. ఈ నిజమైన ఇస్లాం అహ్మదియ్య జమాఅత్ ద్వారనే వ్యాపించునని నిర్ణయించబడెను. కానిప్పుడు వ్యతిరేకతలో ప్రతి చోట ముల్లాలు ముందున్నారు. వారు తమ గద్దేలు ఎక్కడ చేజారిపోతాయోననే భయముతో వ్యతిరేకతలో అన్నచోట్ల ముందుంటున్నారు. పాత కాలములో ధర్మములను వ్యతిరేకించినట్లే హింసకు పాల్పడుచున్నారు. రాజకీయ నాయకులు కూడ ఓట్లు, ఉచిత ఖ్యాతిని పొందుటకు వారినే అనుసరిస్తారు. వాస్తవానికి వారికి ధార్మిక ఓనమాలు కూడ రావు. వారిలో అధికులకు నమాజ్ కూడ సరిగా చేయడం రాదు. బహుశా వారు జుమఅ నమాజ్ మరియు పండుగల నమజ్‌లనే అతి కష్టముగా సల్పుతుంటారు. అయినా కూడ వారు ఇస్లాం అభిమానము పేరున అహ్మదీయులను తప్పక హింసిస్తారు లేదా శాసనసభలో చట్టములు చేయుటకు ప్రయత్నించుతారు.

అహ్మదీయులను ముస్లిమేతరులని నిర్ణయించుటకు పాకిస్తాన్‌లోని కశ్మీర్ శాసనసభలో పాకిస్తానీ ముల్లాలు, ముల్లాలకు ప్రభావితులైన రాజకీయ నాయకులు చట్టమును ప్రవేశ పెట్టుచున్నారు, పెట్టినారు కూడ. వీరు తలచిన విధముగా చేసుకోవచ్చును. అహ్మదీయులను ముస్లిమేతరులని పాకిస్తాన్ అసెంబ్లీ తీర్మానించి సాధించినదేమిటి ? జమాఅత్ అభివృద్ధి ఏమైనా నిలిచిపోయినదా?. అల్లాహ్ తాలా కృపానుసారం జమాఅత్ క్రొత్త క్రొత్త లక్ష్యములను ఛేదించుకుంటూ దూసుకు పోవుచున్నది. సహనముతో అల్లాహ్ తఆలా సహాయము కొరకు ప్రార్థన చేయుట, అతని ముందు మోకరిల్లుట, తమ నమాజులను, ప్రార్థనలను రక్షించుకొనుట ప్రతి అహ్మదీ కర్తవ్యమని జమాఅత్ సభ్యులు గుర్తుంచుకోవలెను. ఈ విషయమే అల్లాహ్ తఆలా అధిక శుభములకు వారసులుగా చేయును.

నేను గత జుమఅ ప్రసంగాలలో ఎన్నో సార్లు తెల్పినట్లు అల్ జజీరియాలో కూడ వ్యతిరేకత ఎదురవ్వుచున్నది. అహ్మదియ్యత్ వలన ప్రజలు జైలులో ఉన్నారు. వారిలో ఒక సంవత్సరము నుండి 3 సంవత్సరముల వరకు శిక్షపడిన వారు గలరు. పదుల సంఖ్యలో గల అహ్మదీయులకు శిక్షలు విధించడం జరిగినది. ఇప్పటి వరకు వారిని జైలుకు పంపించలేదు కాని ఏదో ఒక రోజు వారిని పట్టుకొని జైలుకు పంపించగలరు. ఇందుకు గల కారణం అక్కడి ముల్లాలు అహ్మదియ్యత్ అభివృద్ధిని జీర్ణించుకోలేక పోవడమే. అందుకే అనేక రకాల నిబంధనలను ఆయా దేశాలలో విధిస్తున్నారు.

ఇదే విధముగా బంగ్లాదేశ్‌లో కూడ వరుసగా వ్యతిరేకత ఎదురగుచున్నది. ఇండోనేషియాలో కూడ నడుచుచున్నది. అరబ్ దేశములలో కూడ ఎదురగుచున్నది. కొద్ది రోజుల క్రితం బంగ్లాదేశములోని మైమన్ సింగ్ జిల్లాలోని షభాయి పట్టణములో మన మస్జిద్‌పై మౌల్వీలు దాడి చేసి మన మురబ్బి ముస్తఫీజుర్రహ్మాన్ గారిని గాయపరచిరి. కత్తులు, కటార్లతో ఎంత తీవ్రంగా దాడి చేశారనగా శరీరం మొత్తం

గాయాలపాలైనది. కడుపులో ఎలా దాడి చేశారనగా వారి మూత్రపిండం బయటికి వచ్చినది. మెడపై దాడి చేశారు. కాని ప్రాణధమని మాత్రమే తెగలేదు. చూచిన వారు చెప్పిన ప్రకారం ప్రతి చోట నుండి రక్తపు చెలిమలు ప్రవహించుచుండెను. ఇంతలోనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. వారిని దవాఖానాకు చేర్చారు. ఇంతలోనే జమాఅత్ సభ్యులు కూడ చేరుకున్నారు. ఖుద్దామ్ కూడ వెంటనే చేరుకొని రక్తమిచ్చారు. అల్లాహ్ తఆలా కరుణించెను. మంచి వైద్యులు కూడ యుండిరి. మంచి చికిత్స లభించినది. కొన్ని గంటల వరకు వారికి శస్త్ర చికిత్స జరిగినది. నిన్నటి వార్త ప్రకారం ఆరోగ్యం నిలకడగానే యున్నది. కాని ఇంకా ప్రమాదస్థాయిలోనే యున్నారు. కొంత మేరకు తెలివిలోకి వచ్చారు కూడ. తెలివిలోకి వచ్చిన తరువాత మాట్లాడలేక పోయిరి. కాని కలము, కాగితము తీసుకొని వ్రాసిచ్చిన విషయములు కూడ ఒక విశ్వాసి స్థాయికి తగ్గట్లే యున్నవి. ఇతరుల గురించి చింతన గలదు. ఫలానా మురబ్బి గారి రక్షణకు ఏర్పాట్లు చేయగలరు. ఎందుకనగా వారికి కూడ ప్రమాదము గలదని వ్రాసిరి. అనంతరం తల్లిదండ్రుల గురించి చింతన తెలిపిరి. అల్లాహ్ తఆలా వారికి ఆరోగ్యవంతమైన సుదీర్ఘ జీవితము ప్రసాదించుగాక! త్వరగా స్వస్థత అనుగ్రహించుగాక!

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ముందు నుండే ఈ వ్యతిరేకతలను గూర్చి తెల్పిరి. అహ్మదియ్యత్‌ను స్వీకరించినచో ఇలాంటి కష్టాలను ఎదుర్కొవలసి వచ్చును. కావున వారు (అ) ఈ విషయమును తెలుపుచూ ఒక చోట్ల తెల్పిరి:

" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలములో ముసల్మానులు ఎదుర్కొనట్లుగా మన జమాఅత్ వారు కూడ కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చును. ప్రథమమైన, నూతనమైన సమస్య ఏమిటనగా ఒక వ్యక్తి ఈ జమాఅత్‌లో చేరిన వెంటనే ముందుగా వారి కుటుంబసభ్యులు, బంధు మిత్రులు వారికి దూరమగుదురు. ఒక్క సందర్భములో తల్లి దండ్రులు, సోదర సోదరీమణులు కూడ శత్రుత్వంను ప్రదర్శించెదరు. అస్సలాము అలైకుం అని తెలుపడానికి కూడ వారు ఇష్టపడరు, పైగా జనాజ నమాజ్ చదువుటకు కూడ పాల్గొనరు. ఇలాంటి అనేక సమస్యలు ఎదురవుతుంటాయి. కొందరు బలహీన స్వభావికులు ఉంటారని కూడ నాకు తెలుసు. ఇలాంటి సమస్యలను చూసి వారు ఆందోళన చెందుతుంటారు. కాని ఇలాంటి సమస్యలు తప్పకుండా ఎదురుకావలసి యున్నదని గుర్తుంచుకోగలరు. మీరు ప్రవక్తలు, సందేశహరుల కన్న గొప్పవారు కాదు. వారిపై ఇలాంటి కష్టాలు సమస్యలు ఎన్నో ఎదురైనాయి. దేవునిపై గల మీ విశ్వాసం పటిష్టం చేయుటకై, మీ పరిశుద్ధ మార్పును కల్గజేయుటకై ఇవి వచ్చును. కావున దుఆలలో లీనము కమ్ము. ప్రవక్తలందరి విధానమును తప్పక అనుసరించవలెను. సహనంతో ఈ మార్గములో ప్రయాణించవలెను. అప్పుడు మీకు ఎలాంటి నష్టము వాటిల్లదు. మీరు సత్యమును ఎంచుకున్నందులకు మిమ్ము వీడిన మీ మిత్రులు మీ శ్రేయోభిలాషులు కారు. వాస్తవానికి వారు మీకు సహకరించవలెను. దేవుడు స్థాపించిన ఈ పరంపరలో నీవు ప్రవేశించినందున నిన్ను వీడిన వారితో, నీ నుండి దూరమైన వారితో నీవు ఎలాంటి తగువులాటలు పెట్టుకొనకుము. వారి కోసం వారికి తెలియకుండా దుఆ చేయగలవు. అల్లాహ్ తాలా నీకు అందించిన ఆ వివేకమును, విజ్ఞానమును వారికి కూడ అందించమని దుఆ చేయగలవు. నీవు ఎంచుకున్న మార్గము సరైనదని నీ సత్ప్రవర్తనతో, ఉత్తమ మార్గము ద్వారా నిరూపించుము. "

( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 203, ప్రచురణ 1985)

అహ్మదియ్యత్‌ను స్వీకరించి ఎలాంటి తప్పు, పాపము చేయలేదు. ఎలాంటి తప్పుడు మార్గమును ఎంచుకోలేదు. నీవు సన్మార్గామునే ఎంచుకున్నావు.

ఈ దాడుల తరువాత మనము చూపవలసిన నడవడిక ఇది. ఈ నడవడికను మనము ప్రదర్శించవలెను. చట్టపరమైన చర్యలు మనము చెపట్టెదము, వారి మార్పు కోసం దుఆలు కూడ చేయుదుము. దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకొందుము, కాని అల్లాహ్ తాలా ఆదేశాను సారం మనము ఎనాడు మన సహనాన్ని వీడకూడదు. వీడుటకు ప్రయత్నించరాదు. అన్ని రకాల కష్టాలలో మనము కేవలం అల్లాహ్ ముందే మోకరిల్లు చున్నాము. ఇకపై అతని సన్నిదిలోనే మోకరిల్లెదము. (ఇన్షా అల్లాహ్).

కాని కొందరి గురించి నాకు పిర్యాధులు అందుచున్నాయి. వారికి ఇలాంటి కష్టాలు కూడ ఎదురవ్వడం లేదు, ఇచట ప్రశాంతముగా కూర్చొని యున్నారు, ఇక్కడ వారికి ప్రచారం చేయు అవకాశం కూడ లభిస్తుంది. కొందరికి ముఖాముఖిగా ప్రచారం చేస్తుంటారు. మరి కొందరికి లేదా మౌల్వీలకు అంతర్జాల మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తుంటారు. కొన్ని సందర్భాలలో వారితో సంభాషించుచు అహ్మదీ స్థాయికి తగని విధముగా కఠిన భాష మాట్లాడుతారు. అహ్మదీయుల నోటి నుండి వ్యతిరేకుల గురించి ఇటువంటి తిట్లు, ఇటువంటి సంభాషణ విని చాలా కలత కలుగునని కొందరు వ్రాస్తారు. ఇలాంటి సంభాషణలు ఏ అహ్మదీయునికి విలువలను చేకూర్చవు. ఈ ఆరోపణలు ఎంత వరకు సత్యమైనవో అల్లాహ్ తాలాకే తెలియును. నేను స్వయముగా చూడలేదు. కాని పిర్యాధి చేయు వారు సంభాషణలు కొనసాగించునప్పుడు అహ్మదీయుల కన్న అహ్మదీయేతరులే సున్నితముగా సంభాషించుచున్నారని వ్రాసారు. ఇది నిజమైనచో ప్రచారము చేయకపోవడమే మంచిదని నేను అటువంటి అహ్మదీయులకు చెప్పుచున్నాను. ఈ ప్రచారము అల్లాహ్ తఆలా సామీప్యము లభించే బదులు ఇది అల్లాహ్ తఆలా ప్రకోపమునకు కారణముగా మారును. హదీసులో తెల్పినట్లు అల్లాహ్ తాలాకు సహనంతో, కోపంను అనుచుకొనుచు త్రాగే నీటి చుక్కలే అధికముగా ఇష్టముండును. ఎవరి వద్ద ఆధారము ఉండదో వారికే ఆవేశం వచ్చునని మనము ప్రకటణ చేస్తుంటాము. కావున మన వద్ద ఆధారములు ఉన్నప్పుడు మనము ఆవేశ పడవలసిన అవసరం లేదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును సదా గుర్తుంచుకోవలెను.

"మీరు అన్ని రకాల పీడనము, ఆందోళన కలిగించే ప్రాంతముల నుండి దూరముండవలెనని మీకు పదే పదే చెప్పుటకు నేను నియమించబడ్డాను. దూషణములు విని కూడ సహనము పాటించుము. దుష్టత్వమునకు మంచితనముతో సమాధానిమివ్వుము. అశాంతి కలిగించుటకు ఎవరైనా ప్రయత్నించినప్పుడు మీరక్కడి నుండి వెళ్లిపోవడమే మేలు. మృదువుతో సమాధానిమవ్వుము. పదే పదే జరిగినదేమనగా ఒక వ్యక్తి ఎంతో ఉద్రేకముతో వ్యతిరేకించును. వ్యతిరేకతలో అశాంతి మార్గమును అవలంబించును. తద్వారా వినేవారిలో కోపము కట్టలు తెంచుకొనును. కాని బదులుగా మృదుభాషతో సమాధానము లభించినప్పుడు, దూషణలను ఎదురించినప్పుడు అతనికి స్వయముగా లజ్జ కలుగును. అతని ప్రవర్తన పట్ల సిగ్గుతో తల దించుకొనును. మీరు సహనమును వీడకూడదని నేను పదే పదే మీకు తెలుపుచున్నాను. సహనంతో జరుగు కార్యములు ఫిరంగులతో కూడ జరుగవు. దూషణలకు కూడ మృదువుతో సమాధానమివ్వవలెనని మనకు బోధించబడెను. సహనమే హృదయములను జయించును. ఈ జమాఅత్‌నకు చెందిన ఫలానా వ్యక్తి ఒకరిని దూషించాడని తెలుసుకొని నాకు చాలా దుఃఖము కలుగునని గుర్తుంచుకొనుము. ఈ విధానాన్ని నేను ఏ మాత్రం ఇష్టపడను. ప్రపంచానికే ఉదాహరణగా నిలువలసిన ఒక జమాఅత్ నిష్టాపరత లేని మార్గమును అనుసరించడంను అల్లాహ్ తాలా కూడ ఇష్టపడదు. అంతేగాకా నేను మీకు తెల్పునదేమనగా, ఒకవేళ ఒక వ్యక్తి మన జమాఅత్‌లో ఉంటూ సహనం, ఓర్పును పాటించనిచో అతడు మన జమాఅత్‌లో లేని వాడిగానే భావించమని అల్లాహ్ కూడ గట్టిగా హెచ్చరిస్తున్నాడు. మీరు అధికముగా

ఆవేశంనకు లోనగుటకు గల కారణం బహుశా వ్యతిరేకులు నన్ను తీవ్ర పదాలతో దూషించడమే కావచ్చును. ఇలాంటి వ్యవహారములను మీరు దేవునికే అప్పజెప్పుము. మీరు ఈ విషయంలో ఎలాంటి తీర్మాణం చేయకూడదు. నా వ్యవహారమును కూడ దేవునిపై వేయుము. మీరు దూషణలను ఆలకించి కూడ సహనం, ఓర్పును పాటించుము. నేను వారితో ఎన్ని రకాలుగా దూషించబడుచున్నానో మీకు ఏమి తెలియును. తీవ్ర దూషణలతో కూడిన ఉత్తరములు అధికముగా వస్తున్నాయి. పోస్ట్ కార్డ్లపై కూడ దూషణలు వ్రాసి పంపుచున్నారు. వాటిని చదివినచో దూషణల పురాణం గుర్తుకువస్తుంది. ఎలాంటి దూషణలనగా గతంలో ఏ ప్రవక్తను కూడ ఇలా దూషించి ఉండకపోవచ్చును. అబూజహల్ కూడ ఇంతగా దూషించి ఉండకపోవచ్చునని నేను భావిస్తున్నాను. కాని వీటన్నింటిని వినవలసి వస్తుంది. ఇలాంటి పరిస్థితులలో నేనే సహనం పాటించుచున్నప్పుడు మీరు కూడ సహనం పాటించవలెను. చెట్టునుండి కొమ్మ వేరు కాదు కదా?. వీరు ఎప్పటి వరకు దూషించెదరో మీరే చూడండి. చివరికి ఒక రోజు తప్పక వీరు ఆలసిపోవుదురు. వారి దూషణలు, వారి ఎత్తుగడలు, వారి దుశ్చర్యలు నన్ను ఏనాడు ఆలసిపోవునట్లు చేయవు. ఒకవేళ నేను దేవుని నుండి అవతరించని వాడినైనచో నేను తప్పకుండా ఈ దూషణలకు భయపడేవాడిని. కాని నన్ను అల్లాహ్ తాలాయే అవతరించినాడని నేను ఖచ్చితముగా ఎరుగుదును. అలాంటప్పుడు నేను ఈ చిన్న చిన్న విషయాలకే ఎందుకు భయపడుదును. ఇలా ఎన్నడు జరుగదు. వారి దూషణలు ఎవరికి నష్టాన్ని కల్గించినవో మీరే ఆలోచించండి?. వారికా? లేదా నాకా?. వారి సంఖ్య క్షీణించసాగినది, నా సంఖ్య హెచ్చించసాగినది. ఒక వేళ ఈ దూషణలు ఏ విధముగానైన ఆటంకమును కల్గించ దలచినచో ఈ రెండు లక్షలకు పైగా ఉన్న ఈ జమాఅత్ ఎలా ఏర్పడినది. (నేటికి ఆ దూషణల పరంపర కొనసాగినప్పటికి ఈ జమాఅత్ అల్లాహ్ తాలా అనుగ్రహము వలన 209 దేశాలలో స్థిరపడినది) వీరు వారి నుండే వచ్చారా? లేకా మరేదైనా ప్రాంతము నుండి వచ్చారా?. వారు నాపై అవిశ్వాస తీర్మాణంను ప్రవేశ పెట్టిరి. కాని ఆ తీర్మాణం వలన ఎలాంటి ప్రభావం బహిర్గతమైనది. జమాఅత్ అభివృద్ధి చెందుతూ వెళ్ళుచున్నది. ఒకవేళ ఈ పరంపర ఒక పథకము ప్రకారము కొనసాగుచున్నచో తప్పకుండా ఆ తీర్మాణపు ప్రభావం ఈ జమాఅత్పై పడేది. నా మార్గములో ఆ అవిశ్వాస తీర్మాణం పెద్ద ఆటంకముగా నిలుచేది. కాని ఒక విషయాన్ని అల్లాహ్ తాలా నిర్ణయించి ఉన్నప్పుడు దానిని చెడగొట్టడం మానవుని వలన కాదు. నాకు వ్యతిరేకముగా ఎన్ని ప్రణాళికలను రూపొందించుకొన్నా కూడ చివరికి వారు అసూయతో మరణించెదరు. నేను బాహ్యముగా తెలుపునదేమనగా నన్ను వ్యతిరేకించు వారి చర్య ఎలా ఉన్నదనగా అతి వేగముగా ప్రవహించే నదిని తమ చేతితో అడ్డుకున్నట్లుగా ఉన్నది. పైగా వారు ఆ నదిని అడ్డుకోవలెనని ప్రయత్నించెదరు. కాని ఫలితమును చూసినచో వారు దానిని అడ్డుకోలేక పోవుటను మనము చూడవచ్చును. వీరు కూడ ఆ దూషణలతో అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కాని దీనిని ఏనాడు అడ్డుకోలేరని గుర్తుంచుకోగలరు. దూషించడం సభ్యత గల వ్యక్తుల పనియేనా?. వీరు ఎలాంటి ముసల్మానులు అని నేను ఇలా దూషించే ముసల్మానులపై ఆశ్చర్యమును వ్యక్తపర్చుచున్నాను. ఈ ముసల్మానుల ద్వారా నేను విన్న ఇలాంటి దూషణలను వెనుకబడిన తరగతుల వారి నోటి నుండి కూడ ఏనాడు వినలేదని అల్లాహ్పై ప్రమాణం చేసి చెప్పుచున్నాను. ఈ దూషణల ద్వారా వారు భ్రష్టులని, మూర్ఖులని స్వయముగా అంగీకరిస్తున్నారు. అల్లాహ్ తాలా వారి కన్నులను తెరుచు గాకా!, వారిని కరుణించుగాకా!.

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 203-205, ప్రచురణ 1985, ఇంగ్లాండ్).

కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, సోషల్ మీడియాలో కొందరు అహ్మదీయులు కోపము వలన తప్పుగా లేదా కఠినత్వముతో సమాధానములు ఇచ్చుచున్నారన్న విషయము నిజమైనచో వారు తప్పుకు పాల్పడుచున్నారు. ఇలా ఒక్క పాపమునకు గురి కావడమే కాక మనము మన భావి తరాలను కూడ అహ్మదియ్యత్ నుండి దూరము చేయుచున్న వారమగుదుము. కొందరు యువకులు మన వద్ద బహుశా ఆధారాలు లేకుండా ఉండవచ్చును అందుకే మన వారు కఠినముగా వ్యవహరిస్తు సమాధానం ఇస్తున్నారని భావించవచ్చును. ఈ భావన సరైనది కాదు. నేను ముందుగా తెల్పినట్లుగా ఒకవేళ మనము దూషణలకు బదులుగా దూషణలు చేయుచున్నచో ఎదుటి వారు మన వద్ద ఆధారాలు లేవని భావించవచ్చును. కావున ఇలాంటి వారు తమ ప్రవర్తనలను వెంటనే మార్చుకోవాలి.

మనము ఎల్లప్పుడు సహనంను పాటించవలెనని హజ్రత మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదే పదే మనకు సూచించారు. ఇప్పుడు కూడ నేను మీ ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఉపదేశమును వినిపించెదను. మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనల ఆంతర్యము అర్థం కావటం కోసం నేను పదే పదే వారి ఉపదేశములను మీముందు ప్రస్తావించుచున్నాను. వారిట్లు తెల్పిరి:

“ వీరు నన్ను దూషించిన కూడ నేను వారి దూషణలను పట్టించుకోను. వాటి వలన నేను బాధ పడను. ఎందుకనగా వారు ఈ పోటిలో ఓటమిని చవిచూసారు. అందుకే వారు దూషించడం తప్ప విధేయతను, వినమ్రతను చూపలేరు. అవిశ్వాస తీర్మాణం చేయుదురు. అసత్య వ్యాజ్యములు అంటగట్టుచున్నారు. రకరకాల నిందలు మోపుచున్నారు. వారు తమ శక్తినంతటిని కూడగట్టుకొని నాతో పోటిపడినచో చివరికి విజయం ఎవరిని వరిస్తుందో చూపరులకు తెలుస్తుంది. ఒకవేళ

**విశ్వాసమును అంగీకరించుచు సత్కార్యమును పొందుటకు దుఆ**

رَبَّنَآ اٰمَنَّا فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ﴿٨٤﴾ وَمَا لَنَا لَا نُؤْمِنُ بِاللّٰهِ وَمَا جَآءَنَا مِنَ الْحَقِّ ۙ وَنَطْمَعُ اَنْ يُّدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ الصّٰلِحِيْنَ ﴿٨٥﴾

“ఓ మా పోషకుడా! మేము విశ్వసించితిమి, కనుక మమ్ము సాక్ష్యమిచ్చువారిలో వ్రాసుకొనుము. మేము అల్లాహ్‌ను మా వద్దకు వచ్చిన సత్యమును విశ్వసించక యుండుటకు మాకేమయ్యెను. మా పోషకుడు మమ్ములను సన్మార్గముల వర్గములో చేర్చునని మేము ఆశింతుము. (అల్ మాయిద్‌హ్:84,85)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర.
మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్




ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

నేను వారి దూషణలను పట్టించుకొన్నచో దేవుడు నాకు అప్పగించిన కార్యము నిలిచిపోవును. అందుకే నేను వారి దూషణలను పట్టించుకోవడం లేదు. కావున నేను నా జమాఅత్ సభ్యులకు తెలుపునదేమనగా మీరు కూడ నా గురించి దూషణలు విన్నచో సహనంను పాటించుము. దూషణలకు సమాధానముగా దూషణలను ఏమాత్రం ఇవ్వకూడదు. ఎందుకనగా ఆ చర్యల వలన శుభములు దూరమవుతాయి. అందుకే సహనం, ఓర్పును ప్రదర్శిస్తూ ఒక ఆదర్శకుడిగా నిలబడుము. ఉత్తమ సుగుణాలను ప్రదర్శించుము. ఆలోచన మరియు ఆవేశంలో ఒక భయంకరమైన శత్రుత్వం గలదని గుర్తుంచుకొనుము. ఆవేశం, ఆక్రోశం వచ్చినప్పుడు ఆలోచన శక్తి పనిచేయదు. కాని సహనం వహించువారు వివేకంతో వ్యవహరించవచ్చును. అప్పుడు అతనిలో ఒక వెలుగు వెలుగును. ఫలితముగా అతనిలో నూతన ఆలోచన శక్తులు జనించును. ఆ విధముగా వివేకవంతమైన తెలివితేటలు ఒకదాని తరువాత మరొకటి జనిస్తూంటాయి. ఆవేశం, ఆక్రోశ సమయాలలో హృదయం, మేథస్సు చికటిని అలుముకొని ఉంటాయి, కావున ఆ చీకటికి మరొక చీకటి తోడై అతని మేథో శక్తిని నాశనం చేయును.”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 180, ప్రచరణ 1985, ఇంగ్లాండ్)

కావున వివేకము, ఆలోచన శక్తులను పెంచుకోదలచినచో, హృదయము, మెదడులో కాంతిని పుట్టించుకోదలచినచో కోపము, ఉద్రేకమును అనుక్షణం అదుపులో వుంచుకోవలసిన అవసరం గలదు. అప్పుడే అల్లాహ్ తఆలా శుభములు మరిన్ని కలుగును. కేవలం ఆవేశం, ఆక్రోశం ప్రదర్శించడము వలన జమాఅత్ అహ్మదియ్య అభివృద్ధి చెందదు. నేటి వరకు చెందిన అభివృద్ధి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా నీకు విజయము చేకూర్చెదనని చేసిన వాగ్దానం వలనే సాధ్యమైనది. విజయమును అల్లాహ్ తాలాయే అందించవలసినప్పుడు అతడే మన కార్యములో అనగా మనము చేయు ప్రచారంలో, సేవా కార్యక్రమాలలో శుభములను చేకూర్చును. కావున మనము కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు మాత్రమే ప్రయత్నించవలెను.

మనము ఎల్లప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఉపదేశమును మనమ ముందు ఉంచుకొనుచు మన జీవితంను గడుపవలెను. వారిట్లనిరి: ప్రపంచీకులు ప్రపంచ సాధనాలపైనే నమ్మకంను కల్గి యుంటారు. కాని అల్లాహ్ తాలా ప్రాపంచిక సాధనాల వినియోగంను తప్పనిసరి చేయలేదు, ఒకవేళ అతడు కోరుకున్నచో ఈ సాధనాలు లేకుండా కూడా తాను అనుకున్నది చేసి చూపగలడు. కొన్ని సందర్భాలలో అందుకు తగిన సాధనాలను సృష్టించి తన కార్యమును పూర్తి చేసుకొనును. మరి కొన్ని సందర్భాలలో సిద్ధం చేయబడిన సాధనాలను కూడ చెల్లాచెదురు చేయగలడు. అందుకే తమ కర్మలను పవిత్రముగా చేసుకొనుము. అల్లాహ్ తఆలాను ఎల్లప్పుడు స్మరించుము. నిర్లక్ష్యము వహించకుము. పరుగెత్తుచున్న వేట జంతువు కొంచెం నెమ్మదించినా వేటగాడి చేతికి చిక్కును. ఇదే విధముగా అల్లాహ్ తఆలా స్మరణను కొంచెం నిర్లక్ష్యము వహించిన వ్యక్తి కూడ షైతాన్ చేతిలో చిక్కుకొనును. సదా పశ్చత్తాప పడుము, దానిని ఎప్పుడు మరచిపోకూడదు. ఇస్తిగ్ఫార్ చాలా అధికముగా చేయుము. ఎందుకనగా ఏ అవయవమును ఉపయోగించెదమో ఆ అవయవమే పని చేయగలదు. ఏ అవయవమును వృథాగా విడిచెదమో అది శాశ్వతముగా నిరుపయోగముగా మారిపోవును. ఇలాగే పశ్చత్తాపమును కూడ సదా జాగరూకముగా యుంచుము. లేనిచో అది నిరుపయోగమగును. ఒకవేళ నీవు పూర్తి నిష్ఠతో పశ్చత్తాపము చెందనిచో అది రాతి నేలపై విత్తిన విత్తనం వలె ఉండును. ఒకవేళ పూర్తి నిష్ఠతో పశ్చత్తాపము చెందినచో అది ఒక సారవంతమైన నేలపై విత్తిన వితనంను పోలియుండును. అది దాని సమయానుగుణముగా ఫలములనిచ్చును. నేడు ఇలాంటి పశ్చత్తాపమును అవలంభించుటలో చాలా కష్టములు ఎదురవును. కావున నన్ను దూషించు వారి పట్ల ఉక్రోశంను ప్రదర్శించకుము. నేను అల్లాహ్ తాలా వైపు నుండి సహనంను పాటింపజేయుటకు మాత్రమే అవతరించాను. అందుకే మీరు వారి మార్గదర్శనం కోసం అల్లాహ్ తాలాతో దుఆ చేయగలరు. ఒకవేళ వారు మీ మాటలను వినుటకు ఏ మాత్రం సిద్ధముగా లేరని భావించినచో మీరు వారి నుండి దూరముగా నుండుము. మనకు విజయము చేకూర్చు సాధనాలు ఇస్తిగ్ఫార్, పశ్చత్తాపము, ధార్మిక విద్యలు, అల్లాహ్ తఆలా వైభవమును గుర్తు పెట్టుకొనుట, ఐదు పూటలు నమాజ్ సలుపుట అని గుర్తుంచుకోగలరు. దుఆ ఆమోదమునకు నమాజ్ తాళం చెవి. నమాజ్ చదివినప్పుడు అందులో దుఆ చేయగలరు. నిర్లక్ష్యము వహించకుము. అల్లాహ్ తఆలా హక్కులకు చెందినను, ప్రజల హక్కులకు చెందినను ప్రతి పాపము నుండి దూరముండుము.”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 303 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్ )

మన ప్రథమ కర్తవ్యము అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచుకోవడం. అతని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొనుటకు ఎల్లవేళల ప్రయత్నించడం. అతని మార్గములో త్యాగములు చేయుచూ సహనం, ఓర్పుతో జీవనం కొనసాగించు వారలము కావలెను. అల్లాహ్ తాలా మనకు దుఆలతో పాటు సహనం, ఓర్పుతో జీవనం కొనసాగించు భాగ్యమును చేకూర్చు గాకా!. మనలను ఎల్లప్పుడు అతని అనుగ్రహములను, అతని బహుమానములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్).

నమాజ్ తరువాత నేను గౌ॥ పి.బి నాజిమొద్దిన్ గారి పరోక్ష పార్థివ నమాజ్‌ను చదువించెదను. వీరు కెరళకు చెందిన పెంగాడి జమాఅత్‌కు చెందిన వారు. మే 3 వతేదిన రైలు దుర్ఘటనలో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వారు తన కారులో ప్రయాణం చేయుచుండగా దుర్ఘటన జరిగినది. పవిత్ర ఖుర్ఆన్ ప్రదర్శన నిర్వాహణకు సంబంధించిన ఒక సమావేశానికి హాజరై తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకున్నది. ఎంతో సహృదయులు, ఎల్లప్పుడు ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చేవారు. ఖాదియాన్‌లో నిర్వహించబడే ఇజ్తిమాలకు, జల్సాలకు, మజ్లిస్ షూరా సమావేశాలలో క్రమం తప్పకుండా పాల్గొనేవారు. ఎంతో ఉత్సాహవంతులు. ప్రస్థుతం వారు జిల్లా స్థాయి ఆర్థిక సెక్రటరిగా సేవలందించుచుండిరి. వారి చివరి క్షణం వరకు మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ ఉప అధ్యక్షులుగా కూడ బాధ్యతలు నిర్వర్తించుచుండిరి. వీరు చాలా కాలం వరకు దుబాయిలో కూడ ఉండిరి. అక్కడి ప్రథమ అమీరుగా కూడ బాధ్యతలు చేపట్టిరి. వారికి విశృత స్థాయిలో పరిచయాలు గలవు. ఆ పరిచయాలను వారు జమాఅత్ కోసం మాత్రమే ఉపయోగించేవారు. జమాఅత్ వ్యవస్థను అమితముగా అనుసరించేవారు. తన మిత్రులతో కూడ అనుసరింపజేసేవారు. నమాజ్‌లు సల్పువారు, పవిత్ర ఖుర్ఆన్ పరాయణం చేసేవారు. ఎంతో దయా హృదయులు, పొదుపు తత్వం గలవారు, ప్రజల శ్రేయస్సుకు తోడ్పడేవారు. వారి పిల్లలకు కూడ ఎంతో ఉత్తమమైన క్రమ శిక్షణను నేర్పించిరి. ఎల్లప్పుడు పుణ్య కార్యములను గూర్చి బోధించేవారు. ఖిలాఫత్ వ్యవస్థతో అనుసంధానముగా యుండేవారు. వీరు వస్సియత్ కూడ చేసిరి. వారి ఒక కుమార్తె లండన్‌లో గలదు. ఒక కుమారుడు దుబాయిలో గలడు. అల్లాహ్ తాలా ఈ క్రీ॥ శే॥నికి ఉన్నత స్థాయిని కల్పించుగాకా!, వారి సంతానాన్ని కూడ వారి మార్గంలో నడిపించు గాకా!, ఖిలాఫత్ మరియు జమాఅత్‌తో ఎల్లప్పుడు అనుసంధానమై యుండుగాకా! (ఆమీన్).

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనుమతితో తెలుగు బదర్ సంచిక ఇకపై 8 పేజీలకు బదులుగా 12 పేజీలుగా ప్రచురించబడును. హెచ్చించిన పేజిలలో హుజూర్ గారి పర్యటనల వివరములు, ఇతర వ్యాసములు మరియు రిపోర్ట్స్ ప్రచురించబడును. కావున పాఠకులు ఈ అవకాశమును సద్వినియోగపర్చుకోగలరు. ఇట్లు : సంపాదకులు, బదర్ తెలుగు వార పత్రిక.

# జుమా ప్రసంగము

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన బోధన మనకు ప్రతి సమస్యలో మార్గదర్శనము చేయును. మనలోని ప్రతి ఒక్కరు ఈ బోధనను ఆచరించినచో ఒక చక్కటి సమాజము ఏర్పడవచ్చును. స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ముస్లింలు ఆచరిస్తూ ఉదాహరణగా నిలిచినచో నేడు ముస్లింలపై, ముస్లింల సాంప్రధాయముపై అభ్యంతరం వ్యక్త పరుస్తున్న ముస్లిమేతర ప్రపంచము వారి ఆదర్శనమును చూసి ఇస్లాం పట్ల ప్రభావితులయ్యే వారు.

మనము మన జీవితములను శాంతియుతంగా మార్చుకోదలచినచో, అల్లాహ్ తఆలా శుభములను పొందగోరినచో మన యజమాని, విధేయతార్హులైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సమస్యలో మన ముందుంచిన, అనంతరం ఈ కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు వాటిని స్పష్టముగా మనకు తెలిపి, వాటిని ఆచరించాలని సూచించిన సత్ప్రవర్తనలను మనము మన జీవిత భాగములుగా చేసుకోవలసిన అవసరమున్నది.

స్త్రీలో ఫలానా ఫలానా దుష్టత్వము యున్నందునే మేము కఠినముగా వ్యవహరించవలసి వచ్చునని కొందరు పురుషులు అందురు. అటులైనచో తాము ధార్మిక ప్రామాణికమునకు చేరినామా? అని పురుషులు మొదట తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఇటువంటి పురుషులకు ఉపదేశము చేయుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. పురుషులు సత్యవంతులు కానిచో స్త్రీ ఎలా పుణ్యస్తురాలగును?. ఆం ముందుగా పురుషులు సత్యవంతులైనచో స్త్రీలు కూడ పుణ్యస్తురాలగును. స్త్రీకి కేవలం మాటలతో కాకుండా ఆచరణతో ఉపదేశము చేసినచో మంచి ప్రభావము ఉండును. కేవలం మాటలకే పరిమితం కాకుడదు. కేవలం కఠినంగా వ్యవహరించడమే గాకుండా తమ కర్మల ద్వారా మీరు పుణ్యాత్ములని నిరూపించుకొండి. అంతేగాకా మీరు వేసే ప్రతి అడుగు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకై వేయుచున్నారని నిరూపించండి. ఆచరణాత్మకముగా చేయు ఉపదేశము మాత్రమే ప్రభావం చూపును.

ఒకవైపు తమ బైఅత్ పరంపరలో చేరిన పురుషుల పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఇటువంటి ఆశయములు ఉండగా, మరోవైపు నమాజులలో సోమరులుగా యున్నారని పురుషులలో అధికులను గురించి స్త్రీలు ఫిర్యాదులు చేయడంను మనము చూస్తున్నాము. సామూహిక నమాజ్ అటుంచితే ఇంట్లో కూడ నమాజ్ చదవరు. పురుషులకు ధార్మిక విద్య అతి తక్కువ యున్నది. చాలా మంది పురుషులు చందాలలో వెనుకబడియున్నారు. టి.వి.లో అనవసర, వృథా కార్యక్రమాలను తిలకిస్తారని పురుషుల గురించి ఫిర్యాదులు వస్తున్నాయి. పిల్లల పట్ల శ్రద్ధ వహించరని అనేక పురుషుల గురించి ఫిర్యాదు గలదు. ఇంటి యజమానిగా నిరూపించుటకొనుటకు కోప్పడడం, కొట్టడం తప్ప మరేమి చేయరు.

ఒక పురుషునిగా తమపై గల విభిన్న బాధ్యతలన్నిటిని చెల్లించుటకు ప్రయత్నించవలెను. ప్రేమానురాగ వాతావరణము ఎల్లప్పుడు నిలిచేలా తమ గృహములను ఆదర్శవంతముగా చేసుకోవలెను. ఒక పురుషుడు భర్తగా కూడ యుండును, తండ్రిగా కూడ యుండును. కుమారునిగా కూడ యుండును. కనుక ఈ విధముగా తమ బాధ్యతలను అర్థము చేసుకోవలెను. పురుషునికి ఇంకా అనేక స్థాయిలు గలవు. కాని కుటుంబ ప్రాథమిక ఐక్యత ఏర్పడుటకు ఈ మూడు స్థాయిలనే నేను వివరించాను. తద్వారా సమాజ శాంతికి ఇది ఆధారమగును. ఈ ప్రాథమిక స్థాయిలో శాంతి ఏర్పడినప్పుడు ఇందులో విస్తృత స్థాయిలో సౌందర్యము ఏర్పాటు చేయుటకు ప్రయత్నించవలెను.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 19 మే 2017 ( 19 హిజ్రత్ 1396 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన బోధన మనకు ప్రతి సమస్యలో మార్గదర్శనము చేయును. మనలోని ప్రతి ఒక్కరు ఈ బోధనను ఆచరించినచో ఒక చక్కటి సమాజము ఏర్పడవచ్చును. స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ముస్లింలు ఆచరిస్తూ ఉదాహరణగా నిలిచినచో నేడు ముస్లింలపై, ముస్లింల సాంప్రధాయముపై అభ్యంతరం వ్యక్త పరుస్తున్న ముస్లిమేతర ప్రపంచము వారి ఆదర్శనమును చూసి ఇస్లాం పట్ల ప్రభావితులయ్యే వారు. పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక ఆజ్ఞలు గలవు. కాని అల్లాహ్ ఆలా వాటన్నిటిని ఒక చోట ఒక వాక్యములో ఇట్లని నమకూర్చెను. لَقَدْ كَانَ لَكُمْ فِيْ رَسُوْلِ اللّٰهِ اُسْوَةٌ حَسَنَةٌ (అల్ ఆహజాబ్:22) అనగా మీ కొరకు నిశ్చయముగా అల్లాహ్ ప్రవక్తలో ఒక మంచి ఉదాహరణ గలదు. కుటుంబము నుండి సమాజ సంబంధముల వరకు గల పవిత్ర ఖుర్ఆన్ సమస్త ఆదేశములను పాటించే విధముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము వ్యాపించి యుండెను. దురదృష్టవశాత్తు అధిక ముస్లింలు అల్లాహ్ తాలా యొక్క ఈ ఆదేశాన్ని కేవలం చదువుతూ, ఈ ఆదేశాన్ని గౌరవిస్తూ ఉంటారు కాని ఆచరణ విషయంలో మాత్రం వెనుకడు వేస్తున్నారు. ప్రతి విషయములో ఈ ఉదాహరణను పాటించినప్పుడే స్వచ్ఛమైన విజయము లభించును. కొన్ని సార్లు మానవుడు పెద్ద పెద్ద విషయములలో మంచి ఉదాహరణలను చూపుచుండును. కాని బాహ్య రూపంలో చిన్నగా కనిపించే కొన్ని విషయములను అప్రధానమైనవిగా భావించుచు నిర్లక్ష్యము చేయును. కాని వాటికి భిన్నముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం మనకు ఈ విషయాలను గూర్చి తమ ఉపదేశముల ద్వారా, ఉదాహరణల ద్వారా ప్రత్యేక శ్రద్ధను చూపించిరి.

మనము మన జీవితములను శాంతియుతంగా మార్చుకోదలచినచో, అల్లాహ్ తఆలా శుభములను పొందగోరినచో మన యజమాని, విధేయతార్హులైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సమస్యలో మన ముందుంచిన, అనంతరం ఈ కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు వాటిని స్పష్టముగా మనకు తెలిపి, వాటిని ఆచరించాలని సూచించిన సత్ప్రవర్తనలను మనము మన జీవిత భాగములుగా చేసుకోవలసిన అవసరమున్నది.

పురుషుల వివిధ స్థాయిల వలన వారిపై గల బాధ్యతల గురించి నేనిప్పుడు కొన్ని విషయములు చెప్పదలచితిని. ఇంటి యజమానిగా కూడ పురుషుని బాధ్యత గలదు. పురుషునికి భర్తగా కూడ బాధ్యత గలదు. ఒక తండ్రిగా కూడ పురుషుని బాధ్యత గలదు. కుమారునిగా కూడ పురుషుని బాధ్యత గలదు. ప్రతి పురుషుడు ఈ బాధ్యతలను అర్థము చేసుకొని వాటిని చెల్లించుటకు ప్రయత్నించినచో ఇదే సమాజము విస్తృత స్థాయిలో శాంతిని స్థాపించుటకు, సోదరభావమును స్థాపించుటకు మూలమగును. సంతాన సంస్కరణకు ఇవే కారణమై శాంతి, మానవ హక్కులను స్థాపించు సంతానము వ్యాపించుటకు కూడ దోహదపడును. కుటుంబ సుఖః శాంతులు వీటి ద్వారనే ఏర్పడును.

తమ భార్య హక్కులు చెల్లించకుండా, ఆమెకు ధర్మబద్ధమైన హక్కు చెల్లించకుండా, సంతాన సంస్కరణ హక్కును చెల్లించకుండా భర్తలు కేవలం నామమాత్రపు యజమాన్యము చేయుచున్నారని నేడు చాలా గృహముల నుండి ఫిర్యాదులు కూడ అందుచున్నవి. కేవలం నామ మాత్రము యజమాన్యులు వీరు. భర్తలు భార్యలను కొట్టి కొట్టి శరీరముపై వాతలు పడేశారు లేదా గాయపరచారు లేదా ముఖము వాచినదను ఫిర్యాదులు భారత్ మరియు పాకిస్తాన్‌ల నుండి కూడ వస్తున్నాయి. మరి కొందరు ఈ పశ్చిమ దేశాలలో ఉంటూ కూడ అలాగే ప్రవర్తిస్తున్నారు. మరి కొందరు తండ్రులు పిల్లలపై కూడ దౌర్జన్యం చేస్తున్నారు. ఒకవేళ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించిన తరువాత కూడ మూర్ఖుల వలె యుండదలచినచో తమ స్థితులను మార్చుకుంటామని ప్రతిజ్ఞ చేసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో రావడం నిష్ప్రయోజనమగును.

పురుషులు అల్లాహ్ తాలా హక్కులను చెల్లించాలనే బాధ్యత కల్గియుండి, తమ ఆచరణాత్మక స్థితిగతుల ప్రామాణికమును వృద్ధి చేసుకొను బాధ్యత కల్గి యుండి వారు తమ బాధ్యతలను నెరవేర్చు చున్నారా?. ఒకవేళ వారు ఆయా హక్కులను నెరవేర్చు చున్నచో ఇలా కుటుంబికులపై వారు దౌర్జన్యము చేసేవారు కాదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ యజమానిగా బాధ్యతలు చేపట్టుచూ మొట్ట మొదట దైవ ఏకత్వ స్థాపన ప్రాముఖ్యతను తన భార్యా పిల్లలపై స్పష్టము చేసి దానిని ఆచరింపజేశారు. కాని ఈ పనిని కూడ బలవంతముగా కాక ప్రేమానురాగముతో చేయించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ సంస్కర్తగా ధర్మ శాసన స్థాపన కార్యములలో నిమగ్నమై యుండి కూడ ఒక యజమానిగా తమ కుటుంబసభ్యుల హక్కులు చెల్లించారు. అదికూడ ప్రేమానురాగము, మృదుత్వము, అప్యాయతతో ఈ హక్కు చెల్లించారు. దైవ ఏకత్వ స్థాపన, అల్లాహ్ తఆలా ఆరాధనే మీ బాధ్యత అని వారు (స) ఒక కుటుంబ యజమానిగా వారికిఅవగాహన కల్పించి వారి హక్కులను నెరవేర్చిరి. హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా ఇట్లు తెలిపారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రి వేళలో నఫిల్ కొరకు నిద్రలేచేవారు. వేకువజామున నమాజ్ కంటే కొంచెం ముందు నఫిల్ చదవండి, ఆరాధించండి, అల్లాహ్ తఆలా హక్కు చెల్లించండని నీళ్ల చుక్కలు చల్లి మమ్ములను లేపేవారు.

(బుఖారి కితాబుల్ వితర్, బాబ్ అయిఖజ అన్నభియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం అహలహు బిల్ వితర్, హదీస్ 997)

మరల వారు ఇంటి పనులు ఎలా చేసేవారో, స్త్రీల పనులలో ఏ విధముగా సహాయమందించేవారో వివరించుచు హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లు తెలిపారు. వారు గృహములో ఉన్నత వరకు కుటుంబ సభ్యులకు సహాయమందించే వారు, వారికి సేవలు చేసేవారు. ఇలా వారు నమాజ్ కోసం పిలుపు వచ్చు వరకు చేసేవారు. ఆ తరువాత వారు మస్జిద్‌కు వెళ్ళేవారు.

(సహి బుఖారి, కితాబుల్ అజాన్ బాబ్ మన్ కానా ఫీ ఆజతి అహలుహు....హదీస్ సంఖ్య 676)

ఈ ఆదర్శమును మనము అలవర్చుకోవలెను. మనము అనుసరించవలెను. అంతేగాని భార్యలపై దౌర్జన్యం చేయకూడదు.

హజ్రత్ ఆయిషా (ర) తమ కుటుంబ పనుల వివరాలు తెలుపుచూ ఇట్లు తెల్పిరి: వారు తమ దుస్తులను తామే కుట్టుకునేవారు. బూట్లు కుట్టుకునేవారు. గృహోపకరణాలను మరమ్మతు చేసుకునేవారు.

(ఉమ్దతుల్ ఖారి, షరహ్ సహీ బుఖారి, కితాబుల్ మవాఖీతు స్వలాతు....హదీస్ సంఖ్య 676, సంచిక 5, పుట 298)

ఈ ఉదాహరణలు తమ ముందుంచుకొని భర్తలందరు తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. అంతేగాకా వారి గృహములో పరిస్థితులు ఇలానే ఉన్నాయా? వారు ఇలానే ప్రవర్తిస్తున్నారా? పరిశీలించుకోవలెను.

ఒక సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచర వర్గమునకు భర్త యొక్క బాధ్యతలను, వారి ప్రవర్తనలను గూర్చి తెల్పుచూ ఇట్లనిరి. మంచి ప్రవర్తనలు గల వ్యక్తే విశ్వాసులలో సంపూర్ణ విశ్వాసము గల వ్యక్తి. తమ భార్యలతో సత్ప్రవర్తనతో వ్యవహరించే వ్యక్తియే మీలో మంచి సద్గుణములు గలవాడగును.

(సునన్ తిర్మజీ అబువాబు రిజా, బాబ్ మా జాఆ ఫిల్ హఖ్కి అల్ మర్అతి అలా జౌజిఆ హదీస్ 1162)

తన భార్య పట్ల ఉత్తమముగా ప్రవర్తించని ప్రతి వ్యక్తి తమను తాము పరిశీలించుకోవాలి. ఉన్నత సుగుణాలు, భార్యల పట్ల ఉత్తమముగా ప్రవర్తించడం వంటివి కేవలం ఉత్తమ లక్షణాలే గాకా విశ్వాస ప్రామాణికము యొక్క ఉన్నత స్థాయికి చిహ్నమని కూడ వారు (స) తెల్పిరి.

భర్త బాధ్యతలు, భార్యలతో మంచిగా వ్యవహరించుట గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. స్త్రీల సిగ్గుమాలిన పనులు తప్ప మిగతా కఠినత్వములు, దుష్ప్రవర్తనలను భరించవలెను. పురుషుడై స్త్రీతో తగువులాడుట అతి నీచమైన చర్యగా మాకు అనిపిస్తుంది. అల్లాహ్ తాలా మనలను పురుషులుగా పుట్టించినాడు. వాస్తవానికి అతడు మనలను సంపూర్ణం చేశాడు. అందుకు కృతజ్ఞత ఏమిటనగా మనము ఎంతో మృదువుగా, సున్నితముగా భార్యలతో వ్యవహరించవలెను.

ఒకసారి ఒక మిత్రుడు తనభార్య పట్ల చాలా దురుసుగా ప్రవర్తిస్తూ, కఠిన పదజాలము ఉపయోగించిన విషయమును తెలుపగా హుజూర్ అలైహిస్సలాం చాలా కోపగ్రస్తులైరి. మన జమాఅత్ సభ్యులు ఆ విధముగా ప్రవర్తించకూడదని తెల్పిరి. మరల వ్రాయి వారు ఇలా తెల్పిరి: ఆ తరువాత హుజూర్ గారు చాలా సమయం వరకు మహిళలతో ఏ విధముగా వ్యవహరించవలెను అనే అంశమును గూర్చి చర్చించిరి. మరల ఇట్లు తెల్పిరి: ఈ విషయంలో నా నడవడిక ఎలా ఉన్నదనగా ఒకసారి నేను మా ఆవిడను గట్టిగా పిలిచాను. ఆ పిలుపులో విను వారికి ఏదో కోపముతో పిలిచినట్లుగా అనిపించునట్లు భావించాను, కాని వాస్తవానికి నేను ఎలాంటి కోపముతో పిలువలేదు. అయినా కూడ నేను అలా పిలిచినందుకు ఎక్కడ దేవుడు పాపముగా భావించునో అనే ఆలోచనతో చాలా సమయం వరకు ఇస్తిగ్‌ఫార్ పఠించితిని. ఎంతో వినయంతో, విధేయతతో రెండు రకాల నమాజ్ సల్పినాను. కొంత మొత్తం ధర్మము చేసినాను.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 1-2, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఇది వారి ఆదర్శవంతమైన జీవితం, మరొక మిత్రుడు తన భార్యతో కఠినముగా ప్రవర్తినందున వారు ఎంతో బాధను వ్యక్తపర్చుతూ ఇలా హితబోధ చేసిరి: " చిన్న చిన్న విషయముపై తమ భార్యలతో జగడమాడే, వారిపై చేతులెత్తి వారిని హింసించే వ్యక్తులు సిగ్గుపడవలెను. ఇక్కడ చేతులు ఎత్తడం సాధరణమైన విషయం. ఏకముగా వారిని గాయపర్చుతారు. అలాంటి వారు పశ్చత్తాపము చెందవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉపదేశానుసారం అట్టివారి విశ్వాసం సంపూర్ణమైనది అనబడదు. అలాంటి వారు ఆలోచించుకోవాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉపదేశము వలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆలోచనలో పడిరి. ఎవరి విశ్వాసం సంపూర్ణముగా నుండదో వారు అనేక చోట్ల తప్పటడుగులు వేయుదురు.

కావున బాహ్యముగా చిన్నవిగా కనిపించినను అవి చిన్నవి కావని నేనింతకు ముందే చెప్పాను. ఈ పశ్చిమ దేశాలలో వారి వ్యవహారం పోలీసుల వరకు చేరుతుంది. ఫలితముగా జమాఅత్‌కు చెడ్డపేరు వస్తుంది. అలాంటి వారు ప్రపంచ పరమైన శిక్షను అనుభవిస్తారు. పైగా అల్లాహ్ తాలా ఆగ్రహానికి గురి అయితారు.

స్త్రీలో ఫలానా ఫలానా దుష్టత్వము యున్నందునే మేము కఠినముగా వ్యవహరించవలసి వచ్చునని కొందరు పురుషులు అందురు. అటులైనచో తాము ధార్మిక ప్రామాణికమునకు చేరినామా? అని పురుషులు మొదట తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఇటువంటి పురుషులకు ఉపదేశము చేయుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. పురుషులు సత్యవంతులు కానిచో స్త్రీ ఎలా పుణ్యస్తురాలగును?. ఆం ముందుగా పురుషులు సత్యవంతులైనచో స్త్రీలు కూడ పుణ్యస్తురాలగును. స్త్రీకి కేవలం మాటలతో కాకుండా ఆచరణతో ఉపదేశము చేసినచో మంచి ప్రభావము ఉండును. కేవలం మాటలకే పరిమితం కాకుదదు. కేవలం కఠినంగా వ్యవహరించడమే గాకుండా తమ కర్మల ద్వారా మీరు పుణ్యాత్ములని నిరూపించుకొండి. అంతేగాకా మీరు వేసే ప్రతి అడుగు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకై వేయుచున్నారని నిరూపించండి. ఆచరణాత్మకముగా చేయు ఉపదేశము మాత్రమే ప్రభావం చూపును. మహిళలు కాకుండా మరెవరు కేవలం మాటలతో చక్కదిద్దు

కొందురు. ఒకవేళ పురుషులు తమలో ఏదేని లోపమును కల్గియున్నచో అందుకు అనుక్షణం మహిళలే సాక్ష్యము. దేవునితో భయపడని వ్యక్తితో స్త్రీ ఎలా భయపడుతుంది. అలాంటి మౌల్వీల ఉపదేశములు, ఇలాంటి భర్తల ఉపన్యాసాలు ఏ మాత్రం ప్రభావం చూపవు. అన్ని వేళల ఆచరణతో కూడిన హితోపదేశమే ప్రభావం చూపును. పురుషులు రాత్రి వేళలో నిద్రనుండి మేలుకొని రోదిస్తూ దుఆలు చేసినచో, స్త్రీలు ఒకటి, రెండు రోజులు చూసి ఆ తరువాత ఏదో ఒకరోజు తప్పక ప్రభావితురాలగును. స్త్రీలలో ప్రభావితమయ్యే లక్షణం అధికముగా ఉంటుంది. వారిని చక్కదిద్దుటకు పాఠశాలల అవసరం ఎంతమాత్రము లేదు. పురుషుల ఆచరణయే వారి సంస్కరణకు సరిపడును. ........ అల్లాహ్ తాలా స్త్రీ పురుషులను ఒకే స్వభావంగా పేర్కొన్నాడు. నా భర్తలో ఫలానా పాపము చేస్తాడని వాదించే విధముగా తమ లోపములను పట్టుకొనుటకు స్త్రీలకు అవకాశమిచ్చుట పురుషుల తప్పిదము. తమ లోపాలను ఎత్తి చూపే అవకాశమును ఎంత మాత్రము స్త్రీలకు కల్పించరాదు. పైగా స్త్రీలు ఎంత కష్టపడి వెతికినా ఆమెకు ఎటువంటి లోపము కనిపించనిచో ఆమెకు సన్మార్గ ఆలోచన కలిగి ఆమె ధర్మమును అర్థము చేసుకొనును."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 207-208, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఎంత అన్వేషించినా ఎలాంటి లోపము పురుషునిలో కనిపించనిచో స్త్రీ ధార్మికురాలు కాకున్నా ఆమె ఆలోచనలు స్వయముగా ధర్మము వైపు శ్రద్ధ కల్పించును. కాని ఇక్కడి మహిళలో అధికులను నేను ధార్మికురాలిగా చూసాను. కొన్ని సందర్భాలలో వారే మా భర్తలు ధార్మికము వైపు శ్రద్ధ చేపడం లేదని నాకు పిర్యాధు చేస్తుంటారు.

ఒకవైపు తమ బైఅత్ పరంపరలో చేరిన పురుషుల పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఇటువంటి ఆశయములు ఉండగా, మరోవైపు నమాజులలో సోమరులుగా యున్నారని పురుషులలో అధికులను గురించి స్త్రీలు ఫిర్యాదులు చేయడంను మనము చూస్తున్నాము. సామూహిక నమాజ్ అటుంచితే ఇంట్లో కూడ నమాజ్ చదవరు. పురుషులకు ధార్మిక విద్య అతి తక్కువ యున్నది. చాలా మంది పురుషులు చందాలలో వెనుకబడియున్నారు. టి.వి.లో అనవసర, వృథా కార్యక్రమాలను తిలకిస్తారని పురుషుల గురించి ఫిర్యాదులు వస్తున్నాయి. పిల్లల పట్ల శ్రద్ధ వహించరని అనేక పురుషుల గురించి ఫిర్యాదు గలదు. ఇంటి యజమానిగా నిరూపించుటకొనుటకు కోప్పడడం, కొట్టడం తప్ప మరేమి చేయరు. పురుషులతో స్త్రీలు నేర్చుకునే బదులు చాలా గృహములలో పురుషులకు స్త్రీలు నేర్పించుచున్నారు లేదా పిల్లలు చెడిపోకూడదని వారికి నేర్పించుచుందురు. పిల్లలు సంస్కరణకు దూరమగుటకు కారణం పురుషుల అశ్రద్ధయే లేదా భార్యా పిల్లలపై అనవసరంగా కఠినత్వము ప్రదర్శించడమే. మాతో లేదా మా తల్లితో మా తండ్రి వ్యవహారము మంచిగా లేదని చాలా మంది పిల్లలు నాకు ఫిర్యాదు చేస్తారు. గృహములను శాంతియుతంగా మార్చదలచినచో, భావి తరాలను చక్కదిద్ద దలచినచో వారిని ధర్మముతో జోడించదలచినచో పురుషులు తమ స్థితుల వైపు దృష్టి సారించవలసిన అవసరమున్నది.

పురుషులకు శ్రద్ధ కలిగించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకను ఇట్లనిరి. "పురుషుడు తమ కుటుంబమునకు నాయకుడు. అతడే దుష్ప్రభావము వేసినచో ఇంకెంతగా దుష్ప్రభావము పడునో ఆలోచించవచ్చును. పురుషుడు తమ శక్తులను సందర్భానుసారము, సముచితమైన సమయములో వినియోగించవలెను. ఉదా।। కోపము. కాని హద్దులు దాటినచో పిచ్చితనమునకు నాంది పలుకును. కోపానికి పిచ్చి తనానికి అతి దగ్గరి సామీప్యం గలదు. అతిగా కోపిగించుకునే వ్యక్తి నుండి వివేకము గుంజుకోబడును. వ్యతిరేకునితో కూడ కోపమునకు గుర్రై సంభాషించకూడదు."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 208)

కుటుంబ సభ్యుల పట్లనే గాకా శత్రువులతో కూడ ఇలా కోపముతో సంభాషించరాదు. ఇది ప్రామాణికము. ఇంట్లో భార్యా, పిల్లలను కోపగించుకోకూడదు. వ్యతిరేకి అయినను అతనితో కూడ కోపముతో, వివేకరహితముగా మాట్లాడకూడదు. శత్రువుల నిందలను ఖండించుటకు కూడ కోపముతో అసభ్యకరమైన పదజాలముతో మాట్లాడకూడదు.

నేను ముందుగా తెల్పినట్లు భారతదేశము మరియు పాకిస్తాన్ నుండి మహిళలు తమ భర్తలు చేయు దౌర్జన్యములను గూర్చి వ్రాస్తుంటారు. రెండు చోట్ల అనగా ఖాదియాన్‌లోను, పాకిస్తాన్‌లోను నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఉపశాఖలు ఇటువైపు దృష్టి సారించవలెను. ప్రపంచవ్యాప్తముగా కూడ తమ సంస్కరణ కార్యక్రమాలను నిర్వహించుటకు అధిక శ్రద్ధ వహించవలెను. ప్రచారము చేయుచున్నారు, ధార్మిక సేవలు నేర్చుకుంటున్నారు. కాని గృహములో అశాంతి స్థితులు యున్నచో ప్రచారము ఎలాంటి లాభమును చేకూర్చదు.

మహిళల మనస్తత్వంను వారు పురుషులను ఏ కోణంలో చూడదలుచున్నారో తెలుపుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిట్లు తెల్పిరి: "పురుషుల సుగుణాలన్నింటిని, వారి మంచి నడవడికను మహిళలు చూడదలచినారు. వారు వేటిని చూసెదరనగా, వారి భర్తలో దయాగుణం, సహనం, ధానగుణంలు ఉన్నాయా? లేవా? అని చూసును. వీటిని మహిళలు పరీక్షించినంతగా మరొకరు పరీక్షించలేరు. అందుకే మహిళలను మనస్సు దోచుకునే వారిగా సంభోదిస్తారు. ఎందుకనగా వారు లోలోనే పురుషుల సుగుణాలను దోచుకుందురు. చివరికి ఒక రోజు తప్పక వారు భర్తలో ఉన్న లక్షణాలన్నింటిని స్వీకరించెదరు. ఒక వ్యక్తి ఒకసారి క్రైస్తవ ధర్మమును స్వీకరించిన విషయమును తెలుపడం జరిగినది. అతని భార్య కూడ అతనితో పాటు క్రైస్తవ ధర్మమును స్వీకరించినది. ముందుగా మద్యం సేవించడం ప్రారంభించిరి, ఆ తరువాత ముసుగు వేసుకోవడంను కూడ వదిలి వేసిరి. ఇతరులతో ఆ మహిళ కరచాలనం చేయడం ప్రారంభించినది. కొన్ని రోజుల తరువాత ఆ మహిళ భర్త మరల ఇస్లాంను స్వీకరించెను. ఆ తరువాత అతడు తన భార్యను కూడ ఇస్లాంను స్వీకరించమని తెలుపగా అతని భార్య ఇప్పుడు నేను ఇస్లాంను స్వీకరించడం కష్టతరమని సమాధనమిచ్చిరి. ఇప్పుడు అలవాటు పడిన స్వాతంత్రమును, మధ్యపాన అలవాట్లను నేను వదులుకోలేనని కూడ తెల్పి చెప్పినది. (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 208-209 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్) ఇది చాలా దురదృష్టకరమైన విషయము. ఒక వ్యక్తి ఇస్లాంను వీడి క్రైస్తవ ధర్మమును స్వీకరించెను, కాని ఎందరో వ్యక్తులు ఇస్లాం ధర్మమును వీడకున్నను, పేరుకు ఇస్లాం ధర్మముతో అనుసంధానముగా ఉంటూ, తమను తాము ముస్లింలమని తెల్పుకుంటూ ఉంటారు, కాని వారు స్వేచ్ఛ పేరుతో ఎన్నో తప్పుడు పనులు చేస్తూ ఉంటారు. నేను ముందుగా తెల్పినట్లు ఇతరులను చూసి గాని, భర్తల మాటలు విని గాని స్వేచ్ఛ పేరుతో అనేక మంది భార్యలు అలాంటి తప్పుడు వాతవరణమునకు అలవాటు పడిపోతారు. ఆ తరువాత కొన్ని రోజులకు భార్య అవసారానికి మించి చాలా స్వేచ్ఛగా తిరుగుతుందని భర్తలకు ఆలోచన వస్తుంది. ఆ తరువాత వారిని మరల అట్టి స్వేచ్ఛ నుండి బయటకు తీసుకరావటానికి ప్రయత్నించినచో తగాదలు ప్రారంభమగును. చివరికి కొట్టుకోవడం వరకు పరిస్థితి దిగజారుతుంది. ఇక్కడ కూడ ఇలాంటి సంఘటనలే ఎదురవుచున్నాయి. నేను ముందుగా తెల్పినట్లు ఈ దేశాలలో వెంటనే పోలీసులు మధ్యలో జోక్యం చేసుకోవడం జరుగుతుంది. మహిళల, బాలల హక్కుల సంస్థలు జోక్యం చేసుకుంటాయి. ఆ తరువాత కుటుంబం కూడ విచ్ఛిన్నం అవుతుంది, పిల్లలు కూడ నాశనమవుతారు. అందుకే కుటుంబములు విచ్ఛిన్నం కాక ముందు, పిల్లలు నాశనం కాక ముందు తమపై భార్యా పిల్లల గురించి ధర్మము మోపుచున్న తమ బాధ్యతలను, ఇస్లాం వారికి నిర్ణయించిన కర్తవ్యములను గుర్తించగలరు.

స్త్రీల హక్కులు, వారితో వ్యవహరించవలసిన తీరు గురించి ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. " స్త్రీల హక్కులను ఇస్లాం రక్షించిన విధముగా మరే ధర్మము రక్షించలేదు. క్లుప్తమైన అక్షరములలో وَلَهُنَّ مِثْلُ الَّذِي عَلَيْهِنَّ (అల్ బఖరా: 229) అనగా స్త్రీలపై పురుషుల హక్కులు యున్నట్లే పురుషులపై స్త్రీల హక్కులు గలవని చెప్పెను. కొందరి పరిస్థితి ఎంత దిగాజారి ఉంటుందనగా ఆ అమయకురాల్లను వారి కాలు క్రింది చెప్పుల వలే చూస్తుంటారు, అతి నీచమైన వెట్టిచాకరిని కూడ చేయిస్తారు, దూషించుతారు, చిన్న చూపు చూస్తారు, వారికి ముసుగును ఎంత ఖచ్చితముగా పాటింప జేయిస్తారనగా వారు అందులో శ్వాస ఆడక మరణించునట్లుగా పాటింపజేయిస్తారు." మరల వారు ఇట్లు తెల్పిరి: " భార్య భర్తల అనుబంధము ఇద్దరు స్వచ్ఛమైన మిత్రుల వలె ఉండవలెను. మానవుని గుణగణాలను గూర్చి, దేవునితో వారికి గల అనుసంధానంను

గూర్చి మొదటగా సాక్ష్యమిచ్చువారు భార్యలే. ఒకవేళ వారితోనే వారి ప్రవర్తన సరిగా లేకున్నచో మరి వారు అల్లాహ్‌తో ఎలా సంధి చేసుకోగలరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: **ఖైరుకుం ఖైరుకుం లి అహలిహి** మీలో ఉత్తములు ఎవరనగా,వారి కుటుంబీకులతో సత్ప్రవర్తనతో నడుచుకునే వారే ఉత్తములు. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 417-418)

ఈ ప్రామాణికమును ప్రతి పురుషుడు అలవర్చుకోవాలి.

పురుషులు తండ్రిగా గల బాధ్యతను కూడ గ్రహించవలెను. పిల్లల సంస్కరణ బాధ్యత తల్లిదని మాత్రమే భావించకూడదు. నిస్సందేహముగా కొంత వయసు వచ్చే వరకు పిల్లల సమయం తల్లి వద్దనే గడుచును. అతి బాల్యములో తల్లుల శిక్షణ కీలక పాత్ర పోషించును. కాని దీని వలన పురుషులు తమ బాధ్యతలను విస్మరించరాదు. తండ్రులు కూడ పిల్లల శిక్షణలో తమ పాత్ర పోషించవలెను. ప్రత్యేకంగా కుమారులు 7, 8 సంవత్సరముల వయసుకు చేరినప్పుడు వారిపై తండ్రులు దృష్టి సారించవలసియుండును. లేనిచో ఈ పశ్చిమ వాతావరణములో పిల్లలు చెడిపోయే అవకాశము ఎక్కవ గలదు. పిల్లల ప్రవర్తనలు మంచిగా యుండుటకు తండ్రులు పిల్లలను గౌరవించవలసిన అవసరము యున్నట్లే వారు పరిసరాల దుష్ప్రభావములతో ప్రభావితం కాకుండా యుండుటకు పిల్లలపై గట్టి నిఘా వుంచడం కూడ ముఖ్యమే.

పిల్లల శిక్షణ కొరకు ఆచరణీయ శ్రద్ధ వహించుచు వారి కొరకు దుఆలు చేయు వైపు కూడ దృష్టి సారించుట తండ్రుల కర్తవ్యము. ఇది కూడ ముఖ్యమే.పిల్లలో అధికముగా భిడియము ఉన్నదని, నమ్మకం లేదని, అబద్ధము లాడుచున్నారని అనేక మంది తండ్రులు వాపోవుదురు. అలాంటి పరిస్థితులలో పిల్లలకు చేరువగా ఉండమని వారితో మిత్రుల వలే నడుచుకొమ్మని సూచించినచో వారు అలా చేయడం ద్వారా పిల్లలలో గల భిడియం దూరమవడంను మనము చూస్తుంటాము. పిల్లలకు బయటి వాతవరణం పట్ల గల భయాందోళనలను దూరం చేయుటకు తండ్రులు తమ పిల్లలతో కొంత సమయం బయటి వాతరవణంలో గడుపవలెను.

తండ్రుల మరొక బాధ్యత ఏమిటనగా వారు పిల్లలకు ధార్మిక శిక్షణను నేర్పించవలెను. పిల్లల క్రమశిక్షణ కోసం తండ్రులు ఉదాహరణగా నిలుస్తూ వారి కోసం దుఆ చేయవలెను. క్రమ శిక్షణ యొక్క రుచికరమైన ఫలములు కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే లభించును. అయినా కూడ మానవుడు తన ప్రయత్నమును తాను చేయవలెను.

పిల్లలకు క్రమ శిక్షణ నిచ్చుట, వారి కోసం దుఆ చేయుటను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. “మార్గదర్శనము, నిజమైన శిక్షణ అందించుట అల్లాహ్ తఆలా పని. నిరంతరం నిఘా పెట్టుట, ఒకే పనిపై హద్దులు దాటి పట్టు బట్టుట మనమే మార్గదర్శనమునకు యజమానులమని మనము మన ఇష్టానుసారము అతన్ని ఒక మార్గముపై తీసుకొని రాగలమని భావించుచున్నట్లు సూచించును. ఇదొక రకమైన అన్యారాధనయే. మన జమాఅత్ దీని నుండి దూరముండవలెను. ఇంకను ఇట్లనిరి. మేము మా పిల్లల కొరకు దుఆ చేస్తాము. సూచనప్రాయంగా సూత్రములు, విద్యా ప్రమాణాలను పాటించుతాము. ఇంత కంటే ఎక్కవ కాదు. అనంతరం అల్లాహ్ తఆలానే పూర్తిగా నమ్మెదము. ఎవరిలో సత్కార్య బీజము యున్నదో వారు తగిన సమయములో సశ్యశ్యామలమగుదురు.

( మల్ఫూజాత్ సంపుటి 2, పుట 5, ఎడిషన్ 1985.)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. సంతానము కొరకు కొంత ధనము వుంచాలని కొందరి ప్రజల అభిప్రాయము. ధనము వుంచాలనే ఆలోచన వారికి కలుగుచున్నది. కాని సంతానము దుష్కార్యులు కాకుండా సత్కార్యులు కావలెనని కలత లేనందుకు నాకు ఆశ్చర్యము కలుగుచున్నది. ఇందుకు ఎలాంటి ఆందోళన కలుగదు. అల్లాహ్ తఆలా స్వయముగా ఇట్లనెను. وَهُوَ يَتَوَلَّى الصّٰلِحِيْنَ (అల్ ఆరాఫ్:197) అతడు సజ్జనులకే సంరక్షకునిగా యుండును. దుష్టుడైనచో లక్షల రూ॥ అతని కొరకు విడిచినా పాపములలో నాశనం చేసి బిచ్చగాడగును. అతని కొరకు అనివార్యమైన ఇబ్బందులు, కష్టములలో పడిపోవును.

తమ పిల్లల శిక్షణ వైపు దృష్టి సారించుము, వారి కొరకు దుఆలు చేయుమని తండ్రికి ఇస్లాం ఆదేశమిచ్చినట్లే మీపై కూడ కొన్ని బాధ్యతలు గలవని ప్లిలలకు కూడ ఆదేశించును. మీరు యవ్వన దశకు చేరినచో మీపై కూడ కొన్ని హక్కులు గలవు. వాటిని మీరు చెల్లించవలెను. బంధుత్వముల ఈ హక్కులను పరస్పరం జోడించినప్పుడే శాంతియుత సమాజము ఏర్పడును. తల్లిదండ్రుల హక్కు చెల్లించుట ఎంత పెద్ద బాధ్యతతో, దానికి ఎంత ప్రాముఖ్యత గలదో అను విషయము అందరికి తెలిసియుండవలెను. ఒక బాలుడు యవ్వనమునకు చేరుకున్నప్పుడు తల్లిదండ్రుల హక్కులు ఎలా చెల్లించాలి అని తెలుపుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను ధర్మ యుద్ధమునకు వెళ్ళదలచితినని ఒక వ్యక్తి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై వేడుకొనెను. నీ తల్లిదండ్రులు బ్రతికియున్నారా అని అతన్ని వారడిగిరి. అతడు అవునని అనెను. వారివురి సేవలు చేయుము. ఇదే నీ ధర్మయుద్ధమని బదులిచ్చిరి.

ఒక అనుచరుడు ఇట్లు తెలిపెను. మేము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో యుండగా బనీ సల్మాకు చెందిన ఒక వ్యక్తి వచ్చి ఇట్లు అడిగెను. ఓ అల్లాహ్ ప్రవక్త! తల్లిదండ్రులు మృతి చెందిన తరువాత వారి కొరకు నేను చేయగల పుణ్యము ఏదైనా యున్నదా. ఎందుకు లేదని వారనిరి. మీరు వారి కొరకు దుఆలు చేయగలరు. వారి కొరకు క్షమాపణ యాచించగలరు. ఇతరులతో వారు చేసిన వాగ్దానములను పూర్తి చేయగలరు. వారి బంధు మిత్రులతో వారు తమ జీవితములో యుండిన విధముగా వారితో కలిసి యుండగలరు, మంచిగా వ్యవహరించగలరు. వారి మిత్రులతో మర్యాదగా వ్యవహరించగలరు.

ఒక పురుషునిగా తమపై గల విభిన్న బాధ్యతలన్నిటిని చెల్లించుటకు ప్రయత్నించవలెను. ప్రేమానురాగ వాతావరణము ఎల్లప్పుడు నిలిచేలా తమ గృహములను ఆదర్శవంతముగా చేసుకోవలెను. ఒక పురుషుడు భర్తగా కూడ యుండును, తండ్రిగా కూడ యుండును. కుమారునిగా కూడ యుండును. కనుక ఈ విధముగా తమ బాధ్యతలను అర్థము చేసుకోవలెను. పురుషునికి ఇంకా అనేక స్థాయిలు గలవు. కాని కుటుంబ ప్రాథమిక ఐక్యత ఏర్పడుటకు ఈ మూడు స్థాయిలనే నేను వివరించాను. తద్వారా సమాజ శాంతికి ఇది ఆధారమగును. ఈ ప్రాథమిక స్థాయిలో శాంతి ఏర్పడినప్పుడు ఇందులో విస్తృత స్థాయిలో సౌందర్యము ఏర్పాటు చేయుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్).


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

(అల్‌హాఖ్ఖహ్:45-47) అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము.

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027
HYDERABAD, TELANGANA.

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday 29, Jun 2017 Issue No. 26

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

**కెనడాలోని వాన్ పట్టణములో శాంతి సదస్సు నిర్వాహణ:**
**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన భాగస్వామ్యం మరియు విజ్ఞానవంతమైన ప్రసంగము.**
**వాన్ పట్టణపు మేయర్ గౌ॥ మౌరిజియో బెవిలక్వా, మాజి పార్లమెంట్ సభ్యులు గౌ॥ డిబ్రాషిలిట్, కౌన్సిలర్ సిటి ఆఫ్ వాన్ గౌ॥ మెరిలిన్ లిఫ్రిటి గార్ల ఉపన్యాసములు.**

22 అక్టోబర్ 2016 ( శనివారం)

నేడు తాహిర్ భవనంలో శాంతి సదస్సు సమావేశంను నిర్వహించారు. సాయంత్రం 5:10 ని॥ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తాహిర్ భవనంలోని ఒక సమావేశ ప్రాంగణములోనికి అడుగిడిరి. ఈ సదుస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌ॥ వాన్ పట్టణపు మేయర్ గౌ॥ మౌరిజియో బెవిలక్వా, మాజి పార్లమెంట్ సభ్యులు గౌ॥ డిబ్రాషిలిట్, కౌన్సిలర్ సిటి ఆఫ్ వాన్ కే ఎడ్రిసిజ్ గౌ॥ మెరిలిన్ లిఫ్రిటి గార్ల్లు కూడ తాహిర్ భవనంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారి రాక కోసం మరియు భేటి కోసం నిరీక్షించసాగిరి.

హుజూర్ అన్వర్ అయ్యదల్లాహు తాలా అతిథుల పుర్వాపరాలు తెలుసుకున్న పిదప వారి కుశలంను అడిగి తెలుసుకొనిరి.

హుజూర్ అన్వర్ గారు మాజి పార్లమెంట్ సభ్యులు గౌ॥ డిబ్రాషిలిట్ గారిని లండన్‌కు రావలసిందిగా ఆవ్హానించిరి. వీరు 22 సం॥ పాటు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నుకొనబడిరి. కొన్ని అనివార్య కారణాల వలన పార్లమెంట్ హిల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు పాల్గొనలేక పోయిరి. జమాఅత్ కార్య నిర్వాహకుల ద్వారా వారికి ఆ సమావేశపు ఆహ్వానం అందలేదు.

హుజూర్ గారి రాకకు పూర్వమే ప్రాంగణము అతిథులతో నిండిపోయినది. నేటి ఈ శాంతి సదుస్సు కార్యక్రమానికి 614 మంది అహ్మదియ్యేతర, ముస్లిమేతర అతిథులు హాజరైనారు. వీరిలో వివిధ పట్టణాలకు చెందిన మేయర్స్, కౌన్సిలర్స్, పాత్రికేయులు, డాక్టర్స్, ప్రొఫేసర్స్, టీచర్స్, న్యాయవాదులు మరియు వివిధ శాఖలకు చెందిన అనేక మంది అధికారులు ఉన్నారు.

5:15 ని॥ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ప్రాంగణములోని సభా వేధిక వద్దకు చేరుకొనిరి.

పవిత్ర ఖుర్‌ఆన్ పఠణముతో కార్యక్రమము ప్రారంభము కాగా, చిరంజీవి సాఫిర్ బాజ్వా, విద్యార్థి జామియా అహ్మదియ్య కెనడా పవిత్ర ఖుర్‌ఆన్ పఠణము చేసి ఆంగ్ల మాధ్యమములో అనువాధమును చదువి వినిపించిరి.

**వాన్ పట్టణపు మేయర్ గారి ఉపన్యాసం.**

తదుపరి వాన్ పట్టణపు మేయర్ గౌ॥ మౌరిజియో బెవిలక్వా గారు తన ఉపన్యాసమును ప్రారంభించిరి.

అస్సలాము అలైకుం ఖలీఫతుల్ మసీహ్ మరియు గౌ॥ కెనడా అధ్యక్షుల వారు!

నేను వాన్ పట్టణములో గల 3,25,000 వేల మంది ప్రజల తరుపున మీకు స్వాగతం పలుకుచున్నాను. మేము మీ పర్యటణ కోసం ఎదురుచూస్తూ ఉన్నాము. నాకు గుర్తున్నంత వరకు ఇది హుజూర్ గారి నాలుగవ పర్యటణ. ఈ జమాఅత్‌ను గూర్చి మేము ఆలోచించినచో, ప్రతి సారి మా ముందుకు " అందరిని ప్రేమించు– ఎవ్వరిని ద్వేషించకు" అనే నినాధం పునరావృత్తం మవుతుంది. సాధారణముగా మనము ప్రేమను నామవాచకముగానే ఉపయోగించుకుంటాము. కాని ఒకవేళ ఆ ప్రేమను మనము క్రియా రూపకంలో ఉపయోగించుకోదలచినచో క్రియా రూపకమును నిరూపించుటకు మనము ప్రేమను ప్రదర్శించవలసి యుండును. అదే విధముగా నేను హుజూర్ గారిని గూర్చి ఆలోచించినచో అన్నింటికన్న ముందు హుజూర్ గారి ప్రేమా, అభిమానం, సానుభూతితో కూడిన సందేశం కనుల ముందు కదులాడుతుంది. ప్రపంచానికి ఈ సందేశంతో పాటు అంతర్జాతియ్య ధార్మిక సంప్రదింపులు, అంతర్జాతియ్య ధార్మిక సమానత్వంలు కూడ చాలా అవసరం. ఈ విషయంను గూర్చి గతంలో ఖలీఫతుల్ మసీహ్ క్యాపిటల్ హిల్ వాషింగ్ టన్ డీ.సి, యురోపియన్ పార్లమెంట్ మరియు బ్రిటిష్ హౌజ్ ఆఫ్ పార్లమెంట్‌లో ఎంతో సామరస్యముగా వివరించిరి. మానవ హక్కుల చెల్లింపులు, అంతర్జాతియ్య సంప్రదింపుల ఆంశంపై హుజూర్ గారు తమ ప్రసంగాలలో ఎంతో స్పష్టముగా, విడమర్చి తెల్పిరి. మానవ మనుగడకు చెందిన వివిధ శాఖాధిపతులు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, రాజకీయ నాయకులు, ధార్మిక వేత్తలు మొ॥ వారు ఎందరో వారి ప్రతి కార్యక్రమములో పాల్గొనుచున్నారు.

హుజూర్ ! మీరు అభివృద్ధి చెందిన దేశాల శ్రేయస్సు వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చారు. ప్రత్యేకించి సాంప్రదాయము, ఆహారము, స్వచ్ఛమైన నీరు, విధ్యుత్ వంటి మౌలిక సౌకర్యాల సేకరణ విషయంలో మీరు మాకు ఎన్నో విలువైన సూచనలు ఇచ్చారు. మీరు మీ ఆచరణలలో కూడ ప్రేమను వ్యక్తపర్చుతారని తెలుపుటకు నేను ఈ చిన్న ఉదాహరణను తెలుపడం జరిగినది.

ఖలీఫతుల్ మసీహ్ మన వద్దకు తీసుకవచ్చిన ఈ వైభవోపేతమైన సందేశము విశ్వాసము, సౌభ్రాంతుత్వంతో కూడినది. ఈ కార్యక్రమము యొక్క ఉద్ధేశము ఏమిటి?. ఆ ఉద్ధేశమేమనగా మనమందరము ఏకమై రాబోవు కాలంలో ఒక మార్పును సృష్టించుటకు ప్రయత్నించవలెను. అందుకై మనము కేవలం ఆలోచనలకు, దుఆల వరకే పరిమితమై యుండకుండా అంతకు మించి ప్రయత్నించవలసిన అవరసము మనకు ఎంతైన గలదు. అనగా ఆచరణాత్మకముగా కూడ మనము ప్రయత్నించి చూపాలి. ఆలోచనలు, దుఆలు చేసిన తరువాత ఆచరణాత్మకమైన ఒక ప్రణాళికను కూడ రూపొందించుకోవలసిన అవసరము మనకు ఎంతైన గలదు. అప్పుడే మనము మానవ లక్ష్యము నేరవేర్చుటలో ఉన్నత స్థాయికి చేరిన వారమగుదుము.

ఈ సంవత్సరము కెనడా జమాఅత్ తన 50 వ వార్షికోత్సవమును జరుపుకొనుచున్నందున అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. జమాఅత్ అహ్మదియ్య మన దేశంలో ఎన్నో విధాల మానవ సేవ కార్యక్రమాలను చేపట్టినట్లు మనము అంగీకరించవలెను. అంతేగాకా జమాఅత్ అహ్మదియ్య మనతో అనుసంధానమై యున్నట్లుగా పట్టణ ప్రాంతపు జీవనంలో మనకు ప్రతిరోజు అనిపిస్తుంది. ఈ ప్రాంతము శాంతి ప్రధమైన ప్రాంతముగా పిలువబడుచున్నది. ఎందుకనగా ఈ ప్రాంతము నుండి ప్రేమానురాగాలు అధికముగా ప్రదర్శించబడుతాయి. ఈ ప్రాంతములో కేవలం ప్రేమనే విజయము సాధించును. ఈ ప్రేమయే అన్ని రకాల సమస్యలను కప్పిపుచ్చుతుంది. అంతేగాకా ఇతర సంఘాల వారు కూడ అనుసరించు ఏకైక జమాఅత్ ఇది.

నేనిప్పుడు కొద్ది సమయంలోనే జమాఅత్ అహ్మదియ్య ప్రవేశ పెట్టిన పథకాలను గూర్చి మీ ముందు వివరించెదను. వారి పథకాలలో "మీట్ ఏ ముస్లిం ఫ్యామిలి " అనే పథకము ప్రజలలో ఉన్న విభేధాలను దూరం చేసి దేశంలో ఉన్న కెనడా ప్రజలందరిని ఏకం చేయుటకు ఎంతగానో దొహద పడుతుంది.

"స్టాప్ దా క్రైసెస్" ఈ పథకము ద్వారా దేశమంతట ఉగ్రవాదమునకు వ్యతిరేకముగా పోరుదుచున్నది. అందుకు తగిన వీడియోలు మరియు ఉపన్యాసాలను సిద్దము చేసి ప్రజలను పోరాడునట్లు చేస్తున్నది. ప్రత్యేకించి యువతలో ఇలాంటి ఆలోచనలు రేకెత్తకుండా అడ్డుకొంటుంది.

" జీసెస్ హిజాబి" అనే పథకము ద్వారా ఇస్లాంలో ముస్లిం మహిళల పట్ల అనుమానాలను అసమానతలను దూరం చేస్తూ అందుకు తగిన సమాధానములను ఇస్తుంది. (రాబోవు సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz